

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 254 ఆదివారం 13 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar



## దిల్లీ డిక్లరేషన్‌ను ఆమోదించిన బ్రిక్స్ సదస్సు

- బ్రిక్స్ దిల్లీ డిక్లరేషన్‌ను ప్రకటించిన ప్రధాని మోదీ
- విభేదాలు పక్కనపెట్టి దిల్లీ డిక్లరేషన్‌కు ఆమోదం తెలిపిన అరబ్ దేశాలు
- భారత్ ఆకాంక్షలకు రష్యా, చైనా మద్దతు
- డాలర్‌కు బదులుగా సొంత కరెన్సీలతో వాణిజ్యం

# బ్రిక్స్ కూటమి ఏ దేశానికి వ్యతిరేకం కాదు



- దిల్లీలో ప్రారంభమైన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు
- అతిథులు అందరికీ స్వాగతం పలికిన ప్రధాని మోదీ
- భారతదేశ బ్రిక్స్ అధ్యక్షత అనేది ప్రజల కేంద్రంగా, మానవత్వమే మొదటి ప్రాధాన్యత అనే విధానంపై ఆధారపడి ఉంది
- స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత మా ప్రాధాన్యతలు
- వీటితోపాటు బ్రిక్స్ సహకారాన్ని సామాన్య ప్రజలతో అనుసంధానించడంపై మేము ప్రత్యేకంగా దృష్టి సారించాం

# డీఎస్సీ నియామకాల్లో అర్హతకు పెద్దపీట



- డీఎస్సీపై ఫేక్ ప్రచారం
- పెద్ద అప్పలరాజు ఉద్యోగంపై లోకేశ్ క్లారిటీ
- నేషనల్ ఛాంపియన్‌గా నిలిచిన బాక్సర్ పెద్ద అప్పలరాజుకు డీఎస్సీలో టీచర్ ఉద్యోగం లభించడాన్ని వక్రీకరిస్తూ గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోంది

**అమరావతి**

మెగా డీఎస్సీ-2025 నియామకంపై వైఎస్సార్సీపీ బురద జల్లుతూనే ఉంది. అయితే ఈ రిక్రూట్‌మెంట్?లో అవకతవకలు జరిగాయని అర్హత లేనివారికి ఉద్యోగాలు కట్టబెట్టారని ఆరోపణలు గుప్పిస్తోంది. దీనిపై ఇటు అధికారులు, అటు సర్కార్ కౌంటర్ ఇస్తూనే ఉంది. ఈ క్రమంలోనే డీఎస్సీ నియామకాల్లో కూటమి ప్రభుత్వం అర్హతకు పెద్దపీట వేసిందని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. కానీ వైఎస్సార్సీపీ మాత్రం ఫేక్ ప్రచారంతో క్రీడాకారులను అవమానిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేషనల్ ఛాంపియన్‌గా నిలిచిన ఆంధ్రప్రదేశ్ గర్వించదగ్గ బాక్సర్ పెద్ద అప్పలరాజుకు డీఎస్సీలో టీచర్ ఉద్యోగం లభించడాన్ని వక్రీకరిస్తూ గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని లోకేశ్ మండిపడ్డారు.

- మిగతా3లో



## బ్రిక్స్‌లో భారత్ దౌత్య బలం చూపించాలి

- మోదీ సర్కార్‌కు కాంగ్రెస్ కీలక సూచనలు
- గ్లోబల్ సౌత్‌లో భారత్‌పై నమ్మకం పెంచాలన్న కాంగ్రెస్ ఇరాన్ విషయంలో ఉన్న అనుమానాలకు సమాధానం ఇవ్వాలన్న హస్తం పార్టీ
- సమ్మిట్ వివరాలపై మోదీ ప్రెస్‌మీట్ పెట్టాలని డిమాండ్
- ఇరాన్ విషయంలో స్పష్టత ఇవ్వాల్సిందే!
- యుద్ధం నేపథ్యంలో బ్రిక్స్ సభ్య దేశాల మధ్య విభేదాలు కనిపిస్తున్నాయి

# సంజీవని ప్రాజెక్టు ప్రజారోగ్యంలో గేం ఛేంజర్

- ఆరోగ్య రంగంలో పెను మార్పులకు డబుల్ ఇంజిన్ సర్కారే కారణం
- ప్రపంచానికి కోవిడ్ వ్యాక్సిన్ అందించిన ఘనత భారత దేశానిది, ప్రధాని నరేంద్ర మోదీది
- ఎక్కడికి వెళ్లినా అమరావతి గురించే చర్చ
- విజయవాడలో 249 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 9 క్రిటికల్ కేర్ యూనిట్లు 12 సమగ్ర ప్రజారోగ్య ప్రయోగశాలలు
- కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో కలిసి క్రిటికల్ కేర్ యూనిట్లు ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- పేద, మధ్యతరగతి వర్గాలకు గణనీయంగా తగ్గనున్న ఖర్చు



**అమరావతి**

రాష్ట్రంలో అత్యవసర వైద్యానికి మరింత బలం చేకూర్చేలా నేటి నుంచి క్రిటికల్ కేర్ యూనిట్లు అందుబాటులోకి వచ్చాయి. విజయవాడలో 249 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 9 క్రిటికల్ కేర్ యూనిట్లు, 12 సమగ్ర ప్రజారోగ్య ప్రయోగశాలలను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభిచారు. అంతకుముందు ఉండవల్లిలోని సీఎం నివాసంలో ఇరువురు నేతలు భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం విజయవాడ పాత ఆసుపత్రి వద్ద క్రిటికల్ కేర్ బ్లాక్‌ను

- మిగతా3లో

# వచ్చే ఐదేళ్లలో రూ.64 వేల కోట్లతో ఆరోగ్య వ్యవస్థ బలోపేతం



- విజయవాడలో కేంద్రమంత్రి జేపీ నడ్డా పర్యటించారు
- విజయవాడలో క్రిటికల్ కేర్ యూనిట్లు ప్రారంభించిన కేంద్ర మంత్రి జేపీ నడ్డా
- చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది
- అమరావతి క్వాంటం బయో వ్యాలీ అభివృద్ధికి కేంద్ర సహకారం ఉంటుందని హామీ
- క్వాంటం బయో వ్యాలీ ఏర్పాటు చేయాలన్న సీఎం ఆలోచన బాగుంది

**అమరావతి**

వైద్య ఆరోగ్య రంగంలో ఆంధ్రప్రదేశ్ మంచి ప్రగతి సాధిస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా కొనియాడారు. విజయవాడ అంబేద్కర్ కళావేదిక నుంచి రాష్ట్రంలో క్రిటికల్ కేర్ బ్లాకులు, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లను సీఎంతో కలిసి నడ్డా ప్రారంభించారు. అనంతరం కేంద్రమంత్రి జేపీ నడ్డా మాట్లాడుతూ జాతీయ స్థాయిలో సంజీవని అమలుపై ఆలోచిస్తున్నట్లు తెలిపారు. అమరావతి క్వాంటం బయో వ్యాలీ అభివృద్ధికి కేంద్ర సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. క్వాంటం బయో వ్యాలీ ఏర్పాటు చేయాలన్న సీఎం ఆలోచన బాగుందని కితాబిచ్చారు. ఉమ్మడి, విభజిత ఏపీ అభివృద్ధిలో చంద్రబాబు పాత్ర మరువలేమని

- మిగతా3లో



## ఎన్నికల ప్రక్రియకు పునాది ఓటర్ల జాబితానే

- ప్రపంచంలోనే అత్యంత పారదర్శక ఎన్నికల వ్యవస్థల్లో భారత్‌ది ఒకటి
- భారత ఎన్నికల ప్రక్రియపై సీఈసీ కీలక వ్యాఖ్యలు
- రాజకీయ పార్టీలు, అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లు నిరంతరం పరిశీలనలో భాగస్వాములవుతున్నారు
- యువత ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపు
- 18 ఏళ్లు పూర్తి చేసుకున్న అర్హత కలిగిన ప్రతి భారతీయ పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటం ఎన్నికల యంత్రాంగం బాధ్యత

# వినాయక చవితికి కిటకిటలాడుతున్నమార్కెట్లు

- వినాయక చవితికి మార్కెట్లు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి
- మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అనిత సమీక్ష నిర్వహించి అధికారులకు సూచనలు
- వినాయక చవితకి కిటకిటలాడుతున్న మార్కెట్లు
- గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి
- అనుమతుల కోసం అమలు చేస్తున్న సింగిల్ విండో విధానంపై ఉత్సవ కమిటీలు, ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి



# సంజీవని ప్రాజెక్టు ప్రజారోగ్యంలో గేం ఛేంజర్

-మొదటిపేజీ తరువాయి

కేంద్ర మంత్రి ప్రారంభించారు. 9 సీసీ బ్లాకులు, 12 పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎంతో పాటు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబరు నుంచి ప్రారంభించబోతున్న సంజీవని ప్రాజెక్టు ప్రజారోగ్యంలో గేం ఛేంజర్ కాబోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రిడిక్టివ్-ప్రివెంటివ్-క్యూరేటివ్-కాస్ట్ ఎఫెక్టివ్‌తోపాటు సంజీవిని ప్రాజెక్టు తీసుకొచ్చామని. జనవరి-1 నుంచి ప్రజల హెల్త్ రికార్డులను డిజిటలైజ్ చేస్తున్నామని అన్నారు. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా నాయకత్వంలో ప్రతి ఒక్కరి ఆరోగ్యం మరింత మెరుగవుతుందనే నమ్మకం ఉందన్నారు. రాష్ట్రంలో వైద్యారోగ్యానికి నిధులు కేటాయించిన ప్రధాని మోదీ, కేంద్ర ఆరోగ్య మంత్రి నడ్డాకు ధన్యవాదాలు తెలిపారు. ఇది డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే సాధ్యమైందని చెప్పారు. గత 12 ఏళ్లుగా వైద్య రంగంలో కేంద్రం అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని తెలిపారు.

ప్రపంచానికి కోవిడ్ వ్యాక్సిన్ అందించిన ఘనత భారత దేశానిది, ప్రధాని నరేంద్ర మోదీది అని అన్నారు. 51 వేల మెడికల్ సీట్ల నుంచి రెండింతల కంటే ఎక్కువగా మెడికల్ సీట్లు పెంచారని చెప్పారు. మంగళగిరి ఎయిమ్స్?ను అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. జన ఔషధి కేంద్రాల ద్వారా పేదలకు మందులు ఇస్తున్నారని, అభా కార్డుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని వివరించారు. అమరావతి గురించి లడ్డాఖ్?లో చర్చించుకుంటున్నారని- ఇటీవల ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోందని అన్నారు. అమరావతికి అన్ని చోట్లా అన్ని ప్రాంతాల్లో గుర్తింపు వచ్చిందని చెప్పారు.

**ఎక్కడికి వెళ్లినా అమరావతి గురించే చర్చ**

భవిష్యత్తులో ఎక్కడికి వెళ్లినా అమరావతి గురించి చర్చించుకునే రోజు వస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఫస్ట్ క్వాంటం కంప్యూటర్ అమరావతిలోనే ప్రారంభం కానుందని అన్నారు. అమరావతి క్వాంటం బయో వ్యాలీ ఏర్పాటు చేస్తున్నామని, అమరావతి క్వాంటం బయో వ్యాలీకి జాతీయ గుర్తింపు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని అన్నారు. ఏఐ ప్రొఫెషనల్స్?ను సిద్ధం చేస్తున్నామని యువతకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఫార్మా రంగానికి ఏపీ చిరునామాగా ఉందని, మెడ్ టెక్ పార్క్ ద్వారా మెడికల్ ఎక్విప్మెంట్ ను ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. వంటగది ఫార్మసీగా ఆహారమే ఔషధంగా భావించాలని దానికి అనుగుణంగా ఆహార అలవాట్లు మార్చుకోవాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

ఈ సంప్రదాయ పద్ధతులను పాటిస్తూనే టెక్నాలజీని అందిపుచ్చుకుంటే వైద్యారోగ్య రంగంలో మెరుగైన సేవలు అందించగలమని చంద్రబాబు అన్నారు. వైద్యారోగ్య రంగంలోనే కాదు, టెక్నాలజీని అందిపుచ్చుకుంటే వచ్చే 10 ఏళ్లల్లో అద్భుతమైన ప్రగతిని సాధించగలమని అన్నారు. వైద్యారోగ్యంతోపాటు వివిధ రంగాల్లో ఏపీని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కేంద్ర సహకారం రాష్ట్ర సంకల్పం ప్రజల భాగస్వామ్యంతో ఏపీ నెంబర్-1 స్థానంలో నిలుస్తుందన్నారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు చేసే అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలి కలిసి రావాలని కోరారు. యోగా, ప్రాణాయామం, ధ్యానం వంటివి తప్పనిసరిగా ఆచరించాలని- యోగాభ్యాసంతో ఎనర్జీ లెవల్స్ పెరుగుతాయని చంద్రబాబు పేర్కొన్నారు. హెల్తీ-వెల్తీ-హ్యాపీ ఆంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని- ఇందుకు వైద్య విద్యార్థులు, ప్రజలు కలిసిరావాలని చంద్రబాబు కోరారు.

**పేద, మధ్యతరగతి వర్గాలకు గణనీయంగా తగ్గనున్న ఖర్చు**

"500 బెడ్లతో క్రిటికల్ కేర్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. పేద, మధ్యతరగతి వర్గాలకు గణనీయంగా ఖర్చు తగ్గుతుంది. రాష్ట్రంలో ఆరోగ్య రంగాన్ని మరింత పటిష్టం చేస్తాం. సంజీవని ప్రాజెక్టు గేమ్‌ఛేంజర్‌గా మారబోతోంది. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్‌గా మారబోతోంది. ఆయుష్మాన్ భారత్ పథకంతో చాలామందికి ప్రయోజనం చేకూరుతుంది. నడ్డా నాయకత్వంలో ఆరోగ్య రంగంలో కొత్త ఆవిష్కరణలు వచ్చాయి. ఆరోగ్య రంగంలో పెను మార్పులకు డబుల్ ఇంజిన్ సర్కారే కారణం. అర్హులైన వారికి రూ.5 లక్షల ఆరోగ్య బీమా. 2047 నాటికి ప్రపంచంలోనే మన దేశం ప్రథమ స్థానంలో ఉండాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

"కేంద్ర సహకారం, రాష్ట్ర సంకల్పం, ప్రజల భాగస్వామ్యంతో ఏపీ దేశంలోనే నెంబర్ 1 స్థానంలో నిలుస్తుంది. ప్రభుత్వం వైద్య సేవలు అందిస్తుంది. ప్రజలు తమ జీవనశైలి, ఆహారపు అలవాట్లను మార్చుకోవాలి. వ్యాధుల నివారణకు సేంద్రీయ వ్యవసాయం విధానమే అత్యుత్తమ మార్గం. ప్రతి ఒక్కరు ఆర్గానిక్ ఆహారంతో పాటు యోగా, వ్యాయామం చేయాలి. ప్రాణాయామం ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం కావాలి. ఎంత ఒత్తిడి ఉన్నా రోజులో కేవలం 10 నిమిషాలు ప్రాణాయామం చేయాలి. ప్రాణాయామం, ధ్యానం చేస్తే ఎనర్జీ లెవెల్స్ అద్భుతంగా ఉంటాయి. 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ' లక్ష్య సాధనలో వైద్య విద్యార్థులు ప్రధాన సారథులుగా నిలవాలి."

అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన చికిత్స : అయితే కొత్తగా అందుబాటులోకి వచ్చిన క్రిటికల్ కేర్ బ్లాకుల్లో అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, అల్ట్రాసౌండ్ సదుపాయాలతో పాటు కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ, న్యూరోసర్జరీ వంటి కీలక విభాగాల సేవలు అందుతాయి. అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన చికిత్స అందించేందుకు ఇవి కీలకంగా మారుతాయి. కేంద్రం మంజూరు చేసిన 26 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబరేటరీల్లో ఇప్పటికే 14 పనిచేస్తున్నాయి. తాజాగా మిగిలిన ల్యాబరేటరీలు కూడా అందుబాటులోకి వచ్చాయి. దీంతో మైక్రోబయాలజీ, హీమటాలజీ వంటి కీలక పరీక్షలు జిల్లా స్థాయిలోనే నిర్వహించే అవకాశం ఏర్పడుతుంది. జిల్లా స్థాయిలోనే వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు ఐపీహెచ్ ల్యాబరేటరీలు దోహదపడనున్నాయి. ముఖ్యంగా వివిధ రకాల వ్యాధుల నిర్ధారణలో అవసరమైన పరీక్షలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు వేగంగా వైద్య సేవలు అందే అవకాశం ఉంటుంది. వైద్య మౌలిక వసతులను క్రమంగా విస్తరిస్తూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో సేవల సామర్థ్యాన్ని పెంచే దిశగా ఈ ప్రాజెక్టులు కీలక అడుగుగా నిలవనున్నాయి.

# పాదయాత్రే.. సర్వరోగనివారిణి....

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇటీవల క్యాడర్‌తో, నేతలతో మాట్లాడేటప్పుడు కళ్లు మూసుకుందాం.. కాలం గడిచిపోతుంది అనే ఊతపదాన్ని పదే పదే వాడుతుండటం తీవ్ర చర్చనీయాంశమవుతోంది. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వాన్ని నిత్యం క్షేత్రస్థాయిలో ఎండగట్టడం, ప్రజల్లో ఉండి నిరసనలు చేయడం కంటే.. ఐదేళ్ల కాలాన్ని దాటవేయడమే ప్రధాన వ్యూహంగా ఆయన భావిస్తున్నట్లు కనిపిస్తోంది. మరో ఏడాది ఓపిక పడితే కళ్లు మూసుకునేలోపు పాదయాత్ర సమయం వచ్చేస్తుందని, ఆ ఒక్క పాదయాత్ర చేస్తే చాలు మళ్లీ ఓటర్లు బ్రహ్మరథం పడతారని క్యాడర్‌కు నూరిపోస్తున్నారు. అయితే, వైసీపీ ప్రస్తుతం ఎదుర్కొంటున్న తీవ్రమైన రాజకీయ, సంస్థాగత సమస్యలకు పాదయాత్ర అనేది సర్వరోగ నివారిణి అని జగన్ నమ్మడం ఎంతవరకు సమంజసం?ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయంలో పాదయాత్రలకు ఒక ప్రత్యేకమైన గ్లామర్, ఆకర్షణ ఉండేవి. వైఎస్ రాజశేఖర రెడ్డి, చంద్రబాబు నాయుడు, ఆ తర్వాత వైఎస్ జగన్ చేసిన పాదయాత్రలు వారిని అధికార పీఠం ఎక్కించాయన్నది పచ్చి నిజం. కానీ, ఒకే రాజకీయ వ్యూహం ప్రతిసారీ పలికిస్తుందనుకోవడం పొరపాటే. 2019 నాటికి ఉన్న పరిస్థితులు, సోషల్ మీడియా ప్రభావం, ఓటర్ల మానసిక స్థితి వేరు.. నేటి పరిస్థితులు వేరు. ఒకప్పుడు పర్యటనల ద్వారా ప్రజలను కలవడం కొత్తగా ఉండేది, కానీ ఇప్పుడు డిజిటల్ యుగంలో నాయకుడి ప్రవర్తన, ప్రతిస్పందనలు ప్రతిరోజూ ప్రజల వద్దకే చేరుతున్నాయి. కేవలం ఎన్నికల ముందు ఐదు వేల కిలోమీటర్లు నడిచేస్తే అధికార పీఠం దక్కేంత అమాయకంగా నేటి ఓటర్లు లేరు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడటం, క్షేత్రస్థాయిలో కేడర్‌ను ముందుకు నడిపించడం ప్రధాన బాధ్యత. కానీ, "కళ్లు మూసుకుంటే ఐదేళ్లు గడిచిపోతాయి అనే ధోరణి పార్టీ ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని, కార్యకర్తలను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చోటుచేసుకుంటున్న పరిణామాలు, కేసులు, స్థానిక వివాదాల్లో తమకు అండగా నిలబడే నాయకత్వం కరువైందనే భావన వైసీపీ శ్రేణుల్లో ఉద్భవిస్తోంది. ప్రజా పోరాటాలు చేయకుండా, కేవలం తాడేపల్లి ప్యాలెస్‌కే పరిమితమై ఎన్నికల ముందు వస్తా అని చెప్పడం



వల్ల పార్టీ క్షేత్రస్థాయి పునాదులు మరింత బలహీనపడే ప్రమాదం ఉందనే విశ్లేషణలు వస్తున్నాయి.నేటి ఓటర్లు, ముఖ్యంగా జెన్ జీ, తటస్థ ఓటర్లు ఒక నాయకుడు నిరంతరం ఎలా స్పందిస్తున్నాడు, అసెంబ్లీకి వెళ్తున్నారా లేదా, ప్రజా సమస్యలపై ఎలాంటి ప్రతిపాదనలు ఇస్తున్నారనేది గమనిస్తున్నారు. 2019లో ఇచ్చిన హామీలు, ఆ తర్వాత ఐదేళ్ల పాలనను అనుభవించిన ప్రజలు, ఇప్పుడు కేవలం ఓదార్పులు లేదా సుదీర్ఘ నడకలకే ఓటేస్తారని భావించడం రాజకీయ అపరిపక్వత కిందకే వస్తుంది. పాదయాత్రలకు ఉన్న వాల్యూ కాలక్రమేణా తగ్గిపోయింది. పవన్ కల్యాణ్ చేసిన వారాహి యాత్ర లేదా లోకేష్ చేసిన యువగళం పాదయాత్రలు సైతం సాంప్రదాయ పాదయాత్రల రూపురేఖలను మార్చేశాయి. ఈ నేపథ్యంలో జగన్ పాత తరహా పాదయాత్రనే మళ్లీ నమ్ముకోవడం పెద్ద రిస్క్.వైసీపీ ఎదుర్కొంటున్న అసలు సమస్య పాదయాత్ర లేకపోవడం కాదు. ప్రతి చిన్న విషయానికీ అధినేతపైనే ఆధారపడే సంస్కృతి ఉంది. ఇలాంటి సమయంలో కళ్లు మూసుకుందాం అనే మంత్రం జపిస్తే.. రాబోయే రోజుల్లో క్షేత్రస్థాయిలో పార్టీ ఉనికికే ప్రమాదం వస్తుంది. ప్రతిపక్ష హోదా కూడా దక్కని స్థితిలో ఉన్న పార్టీకి, నిరంతర ప్రజా ఉద్యమాలే ఊపిరి పోస్తాయి తప్ప, రాబోయే పాదయాత్ర కోసం చేసే నిరీక్షణ కాదు. జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర ను ఒక మాయాజాలంగా భావిస్తున్నారు. కానీ రాజకీయాల్లో కాలం దానంతట అదే మాయలు చేయదు. ప్రజా సమస్యలపై పోరాడకుండా, కేవలం కళ్లు మూసుకుని కాలం గడిపేస్తే మళ్లీ జనం ఓటేస్తారనుకోవడం రాజకీయ భ్రమ మాత్రమే. 2029 నాటికి రాజకీయ సమీకరణాలు, జనాభా మార్పులు, ఓటర్ల ప్రాధాన్యతలు ఎలా ఉంటాయో అంచనా వేయకుండా, ఒకే సెంటిమెంట్‌ను పదే పదే నమ్ముకుంటే అది వైసీపీకే పెద్ద దెబ్బగా మారే అవకాశం ఉందనేది రాజకీయ విశ్లేషకుల స్పష్టమైన అభిప్రాయం

# చిన్న శీను ఓపెనర్ మాత్రమే!

**విజయనగరం :** ఉత్తరాంధ్ర రాజకీయాల్లో వైఎస్ఆర్‌సీపీ ఉనికి ప్రశ్నార్థకంగా మారుతోంది. దీనికి క్షేత్రస్థాయి పరిణామాలు బలం చేకూరుస్తున్నాయి. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో దశాబ్దాల పాటు రాజకీయాన్ని శాసించిన ఉద్దండులైన సీనియర్ నేతలు సైతం ఇప్పుడు వైసీపీ జెండా మోసేందుకు వెనుకంజ వేస్తున్నారు. గత ఎన్నికల్లో అధికార దర్పం, అపరిమితమైన ఆర్థిక బలం, పటిష్టమైన యంత్రాంగం ఉండి కూడా దాదాపుగా ప్రతి నియోజకవర్గంలో 50 వేల ఓట్లకు పైగా భారీ వ్యత్యాసంతో ఓడిపోవడం సదరు నేతల ఆత్మవిశ్వాసాన్ని కోలుకోలేని దెబ్బతీసింది. ఆ ఘోర పరాభవం తర్వాతే అనేకమంది సీనియర్లు సైలెంట్ అయిపోగా, మరికొందరు ఇప్పటికే పార్టీకి గుడ్ బై చెప్పారు.ఉత్తరాంధ్ర సామాజిక సమీకరణాలను, ప్రజల ఆలోచనా ధోరణిని నిశితంగా పరిశీలిస్తే.. వైఎస్ఆర్‌సీపీ మళ్లీ పూర్వవైభవాన్ని పుంజుకోవడం దాదాపు అసాధ్యమనే భావన రాజకీయ వర్గాల్లో బలంగా నాటుకుపోయింది. దీంతో తమ సుదీర్ఘ రాజకీయ అనుభవంతో పరిస్థితిని ముందే అంచనా వేసిన సీనియర్



నాయకులు ఒక వ్యూహాత్మక నిర్ణయానికి వచ్చారు. తాము ప్రత్యక్ష రాజకీయాల నుంచి గౌరవప్రదంగా రిటైర్మెంట్ ప్రకటించడం లేదా క్రియాశీల పాత్ర నుంచి తప్పుకోవడం ఒక మార్గమైతే.. తమ వారసులను, ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని కూటమి పార్టీలైన టీడీపీ లేదా జనసేనలోకి పంపించడం మరో ప్రత్యామ్నాయంగా ఎంచుకుంటున్నారు.ముఖ్యంగా విజయనగరం, విశాఖ జిల్లాల్లో బారీ స్థాయిలో సాగుతున్న ఈ వలసలు కేవలం ఆరంభం మాత్రమే. స్థానిక సంస్థల ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో ప్రాదేశిక, పురపాలక వర్గాల్లో ఉనికి కాపాడుకోవడానికి స్థానిక నేతలు డిఫెన్స్‌లో పడ్డారు. వైసీపీ గుర్తుపై పోటీ చేస్తే గెలుపు అవకాశాలు శూన్యమని భావిస్తున్న వీరు, కూటమిలోని ఏ పార్టీ తలుపు తడితే ఆ పార్టీలో చేరేందుకు సిద్ధపడుతున్నారు. అధికారంలో ఉన్న కూటమి మద్దతు లేకుండా క్షేత్రస్థాయిలో రాజకీయాలు చేయడం సాధ్యం కాదనే స్పష్టత రావడంతో, క్యాడర్ మొత్తం ఒక్కొక్కటిగా ఖాళీ అవుతోంది.పార్టీ కేంద్రీకృత నాయకత్వ శైలి, ఎన్నికల ఫలితాల తర్వాత కనీస దిశానిర్దేశం లేకపోవడం కూడా ఈ సీనియర్ల నిష్క్రమణకు వేగవంతం చేస్తోంది. ఏ రాజకీయ పార్టీకైనా క్షేత్రస్థాయి నాయకులే ఆయువుపట్టు. కానీ ఉత్తరాంధ్ర వ్యాప్తంగా అగ్రనేతల నుంచి క్షేత్రస్థాయి ప్రసిద్ధ ముఖాల వరకు అందరూ జెండా ఎత్తేస్తుండటంతో వైసీపీ పూర్తిగా దెబ్బతింది. రాబోయే స్థానిక పోరు ముగిసేనాటికి ఉత్తరాంధ్రలో వైఎస్ఆర్‌సీపీ బోర్డు తిప్పేయడం లేదా నామమాత్రపు స్థానానికి పరిమితం కావడం ఖాయంగా కనిపిస్తోంది.

## వచ్చే ఐదేళ్లలో రూ.64 వేల కోట్లతో ఆరోగ్య వ్యవస్థ బలోపేతం

-మొదటిపేజీ తరువాయి

వ్యాఖ్యానించారు. ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నడ్డా చెప్పారు.

ఏపీలో రూ.1,271 కోట్లతో 24 క్రిటికల్ బ్లాకులు, 25 ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లు, 45 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు నిర్మించబోతున్నామని తెలిపారు. క్రిటికల్ కేర్ బ్లాక్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో కేంద్రమంత్రి మాట్లాడారు. చంద్రబాబుతో కలిసి క్రిటికల్ కేర్ బ్లాక్‌లు, ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.

గత దశాబ్ద కాలంగా దేశంలో ఎన్నో ఆరోగ్య విధానాలు తీసుకొచ్చామని కేంద్రమంత్రి జేపీ నడ్డా అన్నారు. ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేసే ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నందుకు గర్విస్తున్నానన్నారు. ఆరోగ్య మౌలిక సదుపాయాల కల్పనలో ఇదో ముందడుగు చేశారన్నారు. ఇలాంటి కార్యక్రమాల రూపకల్పనలో కీలకపాత్ర పోషించిన చంద్రబాబుకు అభినందనలు తెలిపారు. కొవిడ్ తర్వాత ఆరోగ్య వ్యవస్థలను పటిష్టం చేయడంపై మోదీ దృష్టి సారించారన్నారు. వచ్చే ఐదేళ్లలో రూ.64 వేల కోట్లతో ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేయబోతున్నామన్నారు. వంటగదే ఫార్మసీ, ఆహారమే ఔషధమని చంద్రబాబు తరచూ చెబుతారని, అది అక్షరాలా నిజమని జేపీ నడ్డా పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని చిన్ని, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

**మిషన్ ఇంద్రధనుస్సులో ఏపీ అగ్రస్థానంలో**

అలాగే వ్యాధి వచ్చాక నయం చేయడం కాకుండా, 2017 జాతీయ ఆరోగ్య విధానం ప్రకారం ప్రివెంటివ్, ప్రమోటివ్ వంటి వైద్య విధానాలకు పెద్దపీట వేసినట్లు చెప్పారు. యు-విన్ టెక్నాలజీ ద్వారా పిల్లలకు పుట్టినప్పటి నుంచి 16 ఏళ్ల వయసు వచ్చే వరకూ 27 డోసుల వ్యాక్సినేషన్‌ను డిజిటల్‌గా పర్యవేక్షిస్తున్నారు. మిషన్ ఇంద్రధనుస్సులో ఏపీ అగ్రగామిగా నిలిచిందని, ఇందుకు కృషి చేసిన వారికి అభినందనలు తెలిపారు. 30 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ హైపర్‌టెన్షన్, డయాబెటిస్, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ల కోసం పెద్దఎత్తున స్క్రీనింగ్ నిర్వహిస్తున్నారని చెప్పారు.

దేశంలో వైద్యం కోసం ప్రజలు తమ సొంత జేబు నుంచి వెచ్చించే ఖర్చు 2014-15 నాటికి 62% ఉండగా, అది ఇప్పుడు 43.4 శాతానికి పడిపోయిందని అన్నారు. కేవలం 12 ఏళ్లలో దేశవ్యాప్తంగా 23 ఎయిమ్స్ సంస్థలు రాగా, మంగళగిరి ఎయిమ్స్ 960 పడకలతో అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తోంది. సిద్ధార్థ, అనంతపురం వైద్య కళాశాలల్లో సూపర్ స్పెషాలిటీ బ్లాకుల కోసం రూ.300 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు.

## డీఎస్సీ నియామకాల్లో ప్రభుత్వం అర్హతకు పెద్దపీట

-మొదటిపేజీ తరువాయి

ఆయన సెమీఫైనల్ పోరాటానికి సంబంధించిన వీడియోలు ఇప్పటికీ దూరదర్శన్‌లో ఉన్నాయని స్పష్టం చేశారు. రాష్ట్రం గర్వించే క్రీడాకారుడిని అవమానించే ప్రచారాన్ని జగన్ ఇప్పటికైనా ఆపాలని హితవు పలికారు. అసలు వాస్తవాన్ని ప్రజలకు తెలియజేసేలా పెద్ద అప్పలరాజుపై ఫేక్ ప్రచారం అసలు వాస్తవం పేరుతో లోకేశ్ ఎక్స్ వేదికగా వీడియోను రిలీజ్ చేశారు.

మరోవైపు మంత్రి నారా లోకేశ్‌ను విమర్శించే స్థాయి కొడాలి నానికి లేదని మంత్రి వాసంశెట్టి సుభాశ్? విమర్శించారు. 7వ తరగతి కూడా పాస్ కాని నానికి విద్యారంగం, డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీకి వచ్చే దమ్ము వైఎస్సార్సీపీ నేతలకు లేదని ఆక్షేపించారు. 11 సీట్లకు ఘోరంగా పడిపోయినా జగన్?కు ఇంకా బుద్ధి రాలేదని, కొడాలి నాని లాంటి నేతల వల్లే ఆ పార్టీ ఘోర పరాజయం పాలైందని పేర్కొన్నారు.

## వినాయక చవితికి కిటకిటలాడుతున్న మార్కెట్లు

వినాయక చవితి అంటేనే పెద్ద పండుగ. నెల రోజుల ముందు నుంచే సందడి నెలకొంటుంది. ఈ నెల 14న జరగబోయే ఈ పర్వదినం కోసం విభిన్న రకాల వినాయక విగ్రహాలు రూపుదిద్దుకుంటున్నాయి. పందిళ్లు, వీధులు, బహుళ అంతస్తు భవనాల్లోనూ ఉత్సవాల సన్నాహాలు జోరందుకున్నాయి. పర్యావరణహితం కోసం మట్టి విఘ్నేశ్వరుడ్నే పూజించాలన్న ఆసక్తి ప్రజల్లో పెరుగుతోంది. గణేశ్



ఉత్సవాలపై మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అనిత సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.

**కొనుగోలుదారులతో కిటకిట**

వినాయక చవితి సందర్భంగా మార్కెట్లన్నీ కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. చవితి వేడుకలకు ఒకరోజే సమయం ఉండడంతో మార్కెట్లకు పెద్ద సంఖ్యలో జనం తరలిరావడం వల్ల సందడి వాతావరణం నెలకొంది. గతంతో పోలిస్తే పూజా సామగ్రి ధరలు మరింత పెరిగాయని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. అలాగే గణేశుని మట్టి బొమ్మలు సైజును బట్టి రూ.30 నుంచి రూ.200 మధ్య ధరల్లో అమ్ముతున్నారని కొనుగోలుదారులు వాపోతున్నారు.

**కొనుగోళ్లు పెరగడంతో**

వినాయక విగ్రహాలు, పూజా సామగ్రి, మోదకాలు, పండ్లు, పువ్వుల అమ్మకాలు పెరగడంతో చిన్న, మధ్య తరహా వ్యాపారుల్లో ఆశావాదం నిండింది. గత సంవత్సరంతో పోలిస్తే అమ్మకాలు మెరుగ్గా ఉన్నాయి. "వినాయకుడు వచ్చి మా వ్యాపారాలకు కూడా శుభం కలిగిస్తాడని నమ్మకంగా ఉన్నాం" అని వ్యాపారులు ఆనందంగా చెబుతున్నారు. పండుగ సమయంలో కొనుగోళ్లు పెరగడంతో మార్కెట్లలో సందడి నెలకొంది.

**ఎస్పీలతో టెలికాన్ఫరెన్స్**

గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని హోం మంత్రి అనిత ఆదేశించారు. రాష్ట్రంలోని జిల్లాల ఎస్పీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి, గణేష్ ఉత్సవాల నిర్వహణ, మండపాలు, ఊరేగింపులకు అనుమతులపై సుదీర్ఘంగా చర్చించారు. అనుమతుల కోసం అమలు చేస్తున్న సింగిల్ విండో విధానంపై ఉత్సవ కమిటీలు, ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. మండపాలు, ఊరేగింపుల విషయంలో నిబంధనలను ప్రజలకు వివరించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. నిన్న సీఎం చంద్రబాబు సమక్షంలో జరిగిన శాంతి భద్రతల సమీక్షలోని అంశాలపై కూడా ఎస్పీలతో చర్చించిన అనిత శాంతి భద్రతల పరిరక్షణలో ఎక్కడా నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు.

**అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు**

వినాయక చవితి సందర్భంగా ప్రయాణికుల నుంచి అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. పండుగ రద్దీ దృష్ట్యా ప్రైవేట్ బస్సులపై ప్రత్యేక నిఘా పెట్టాలని, అధిక ఛార్జీల వసూళ్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులను దోపిడీ చేస్తే సహించేది లేదని స్పష్టం చేసిన మంత్రి, వాహనాలు 80 కిలోమీటర్ల వేగం దాటకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణికుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిబంధనలు ఉల్లంఘించే బస్సులను సీజ్ చేయాలని ఆదేశించారు. అధిక ఛార్జీలు వసూలు చేసే ప్రైవేట్ బస్సులపై ప్రయాణికులు వెంటనే ఫిర్యాదు చేయాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు.

**ముఖ్యమైన జాగ్రత్తలు**

వినాయక చవితి పండగ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, ప్రజా భద్రత కోసం కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు నీటి కాలుష్యానికి దారితీస్తాయి. విసర్జన సమయంలో కృత్రిమ చెరువులు లేదా అధికారులు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లోనే చేయాలని సూచిస్తున్నారు. విద్యుత్ దీపాలు, డెకరేషన్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. శబ్ద కాలుష్యం నివారించి, లౌడ్ స్పీకర్లను నిర్ణీత సమయాల్లోనే ఉపయోగించాలి. పిల్లలు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక శ్రద్ధ అవసరం. ఈ జాగ్రత్తలు పాటిస్తే పండగ ఆనందంగా, సురక్షితంగా జరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

## శాంతియుత వాతావరణంలో ప్రజలు పండుగలను నిర్వహించుకోవాలి

-పులివెందుల రూరల్ సీఐ శాంతి లాల్



లింగాల కదిలించే వార్త సెప్టెంబర్ 12

ప్రజలు శాంతియుత వాతావరణంలో పులివెందుల రూరల్ సీఐ శాంతి లాల్ పేర్కొన్నారు. లింగాల మండలం అంబకపల్లి గ్రామంలో పులివెందుల రూరల్ సీఐ శాంతి లాల్ మరియు ఎస్సై జగదీశ్వర్ రెడ్డి గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వినాయక చవితి పండుగను గ్రామస్తులందరూ శాంతియుతంగా జరుపుకోవాలని, ఆర్గనైజర్లు స్వామి వారి నిమజ్జనం అయ్యేవరకు జాగ్రత్తగా ఉండాలని ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా పోలీసులకు ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేత చెంద్రాయుడిని పరామర్శించిన బీటెక్ రవి

-ఆరోగ్య పరిస్థితిపై ఆరా.. అండగా ఉంటామని భరోసా

వేంపల్లె సెప్టెంబరు 12 (కదిలించే వార్త):



వేంపల్లె మండలం ఇడుపులపాయకు చెందిన టీడీపీ నాయకుడు పీపీ చెంద్రాయుడిని పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి శనివారం పరామర్శించారు. అనారోగ్యంతో శస్త్రచికిత్స చేయించుకుని ఇంటికి చేరుకున్న చెంద్రాయుడి ఆరోగ్య పరిస్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఎలాంటి సహకారం అవసరమైనా తనకు వెంటనే ఫోన్ చేయాలని, తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం ఇడుపులపాయ గ్రామంలో నెలకొన్న సమస్యలను స్థానిక టీడీపీ నాయకులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి, గండి ఆలయ చైర్మన్ కళ్లూరు వెంకటస్వామి, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, క్లస్టర్ ఇన్‌చార్జ్ మహమ్మద్, మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, వీరన్నగట్టుపల్లె బాషా తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## వేంపల్లిలో పోలీసుల ఫుట్ పెట్రోలింగ్

-ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే ఆక్రమణల తొలగింపు





వేంపల్లె సెప్టెంబరు 12 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజల భద్రతలో భాగంగా పోలీసులు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించినట్లు సీఐ నరసింహులు తెలిపారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు పోలీసు సిబ్బందితో కలిసి పర్యటించినట్లు చెప్పారు.ఈ సందర్భంగా రహదారులపై ట్రాఫిక్ రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న ఆక్రమణలను తొలగించినట్లు సీఐ తెలిపారు. వాహనాలు, ప్రజలు స్వేచ్ఛగా రాకపోకలు సాగించేలా రహదారులను అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.పట్టణంలో ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే విధంగా రహదారులను ఆక్రమించుకోవద్దని వ్యాపారులు, ప్రజలకు సీఐ సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి రాకపోకలకు ఇబ్బందులు కలిగించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విజిబుల్ పోలీసింగ్‌ను కొనసాగిస్తూ పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు సీఐ నరసింహులు తెలిపారు.

## శ్రీ కృష్ణరాయ ఆలయానికి హైదరాబాద్ వైద్యుల విరాళం

-నిత్యాన్నదానానికి స్టీల్ ప్లేట్లు అందజేత

వేంపల్లె సెప్టెంబరు 12 (కదిలించే వార్త):



భక్తుల సౌకర్యార్థం శ్రీ కృష్ణరాయ ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి హైదరాబాద్‌కు చెందిన వైద్యులు డాక్టర్ శ్రావిన్, డాక్టర్ సురేణు తమ వంతు సహకారం అందించారు. నిత్యాన్నదానంలో భక్తులు వినియోగించేందుకు స్టీల్ ప్లేట్లను విరాళంగా అందజేశారు.దాతల తరఫున భాస్కర్ స్టీల్ ప్లేట్లను ఆలయ కమిటీకి అందజేసి, అనంతరం ఆలయ పూజారికి అప్పగించారు. ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని నాగిరెడ్డి పేర్కొన్నారు.ఆలయ సేవా కార్యక్రమాలకు సహకారం అందించిన డాక్టర్ శ్రావిన్, డాక్టర్ సురేణులకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## రాధ హత్య కేసులో భర్త అరెస్టు

-హత్యకు ఉపయోగించిన రాయి, కట్టె స్వాధీనం

చక్రా పేట సెప్టెంబరు 12

(కదిలించే వార్త) క్రైమ్ న్యూస్:



రెడ్డివారిపల్లి గ్రామం మాలపల్లిలో ఈ నెల 8న జరిగిన గొంగటి రాధ హత్య కేసులో ఆమె భర్త గొంగటి నాగార్జున అలియాస్ కరుణను అరెస్టు చేసినట్లు ఆర్‌కే వ్యాలీ సీఐ సి. శంకర్‌రెడ్డి తెలిపారు. పోలీసుల వివరాల మేరకు రాధ హత్య అనంతరం కేసు దర్యాప్తును ముమ్మరం చేసిన పోలీసులు నిందితుడు నాగార్జున కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో బి.టి.పల్లి గ్రామ సమీపంలో నాగార్జునను అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి హత్యకు ఉపయోగించినట్లు భావిస్తున్న రాయి, కట్టెను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.కేసులో మరికొందరి పాత్ర కూడా ఉందని కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో ఆ కోణంలోనూ దర్యాప్తు కొనసాగిస్తున్నామని సీఐ శంకర్‌రెడ్డి పేర్కొన్నారు. అన్ని అంశాలను పరిశీలించి కేసు దర్యాప్తు పూర్తి చేస్తామని తెలిపారు.

## భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి స్క్రిప్ట్ చదవడం మాని, నిజాలు మాట్లాడాలి

-లక్షల మంది నిరుద్యోగుల జీవితాలను భ్రష్టు పట్టించిన ఘనత నారా లోకేష్

-వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకర రవి కుమార్

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 12

తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి స్క్రిప్టులు చదవడం మాని ప్రజలకు నిజాలు తెలియజేయాలని, కనీస విజ్ఞత, నోటి శుద్ధం లేకుండా, ఏది పడితే అది మాట్లాడటం ఆయన దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని యువజన విభాగం రాష్ట్ర నాయకులు సుంకర రవి విమర్శించారు. శనివారం పులివెందులలోని ఓల్డ్ ఎమ్మెల్యే కార్యాలయము నందు ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో వైసీపీ యువజన విభాగం నేతలు మాట్లాడుతూ రాంగోపాల్ రెడ్డి ప్రతిపక్షాలపై బురద జల్లడమే లక్ష్యంగా రామగోపాల్ రెడ్డి, అసలు రాష్ట్రంలో నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయంపై ఎందుకు మాట్లాడటం లేదో సమాధానం చెప్పాలని, స్క్రిప్ట్ చదవడం మానేసి, నిజాలు మాట్లాడటం నేర్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని, డీఎస్సీ లో కూటమి ప్రభుత్వానికి అంటిన మరక వంద ఏళ్లయినా రాష్ట్రంలో మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగ యువతను నట్టేట ముంచిన ఘనత ఈ కూటమి ప్రభుత్వాని దేనిని, అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ అంటూ ఆర్భాటం చేసి, నేడు కోర్టు కేసులు, వాయిదాల పేరుతో కాలయాపన చేస్తూ లక్షలాది మంది అభ్యర్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని, డీఎస్సీ నిర్వహణలో ఈ ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వైఫల్యం, నిరుద్యోగులకు నారా లోకేష్ ద్రోహం చేశారని, రాష్ట్రంలో ఐటీ, యువజన సర్వీసుల శాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ పూర్తిగా విఫలమయ్యారని, ఎన్నికల ముందు యువతకు ఇచ్చిన "యువగళం" హామీలు ఏమయ్యాయి? "జాబ్ రావాలంటే బాబు రావాలి" అన్న నినాదం కాస్తా, నేడు "బాబు వచ్చాడు.. ఉన్న ఉద్యోగాలు ఊడాయి" అనేలా పరిస్థితి మారిందని, ఏటా డిసెంబర్‌లో జాబ్ క్యాలెండర్ ఇస్తామన్న మాట ఏమైంది? నిరుద్యోగ భృతి హామీ ఏమైందో తెలపాలని, లక్షల మంది నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లి, వారి జీవితాలను భ్రష్టు పట్టించిన పూర్తి బాధ్యత నారా లోకేష్‌దే. పరిశ్రమలు తీసుకురావడంలో వైఫల్యం, ఉన్న ఉపాధి అవకాశాలను దెబ్బతీయడం ద్వారా యువత



భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేశారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల పక్షాన నిలబడి పోరాడుతుందని, ఇప్పటికైనా ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి తన నోటి దురుసుతనాన్ని అదుపులో పెట్టుకోవాలని, కూటమి ప్రభుత్వం తక్షణమే నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవదత్త, రాజా నాయుడు, రమేష్ కుమార పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా మట్టి విగ్రహాలను పూజించాలి

-పులివెందుల తెదేపా ఇన్చార్జ్ బీటెక్ రవి

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 12

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రజలంతా మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి పిలుపునిచ్చారు. శనివారం పులివెందుల శ్రీరామ హాల్ రోడ్డులోని ఫిజియోథెరపీ సాయి క్లినిక్ సాయి ఆధ్వర్యంలో పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లత రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి మట్టి వినాయక విగ్రహాలను భక్తులకు పంపిణీ చేశారు. పులివెందుల నియోజకవర్గ పరిధిలో ప్రజల్లో పర్యావరణ అవగాహన కల్పించే లక్ష్యంతో వెయ్యికి పైగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు బీటెక్ రవి తెలిపారు. పీవోపీ, రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాల నిమజ్జనం వల్ల జలవనరులు కలుషితమవుతాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ఉపయోగించాలని కోరారు. అశ్లీల గీతాలు, రాజకీయ



ప్రచార పాటలకు డీజే అనుమతులు ఇవ్వబోమని ఆయన స్పష్టం చేశారు. డీజేలను కేవలం భక్తి గీతాలు, ఆధ్యాత్మిక సంకీర్తనలకు మాత్రమే నిబంధనల మేరకు వినియోగించాలని సూచించారు. ప్రజలంతా శాంతిభద్రతలకు సహకరిస్తూ, భక్తి భావంతో,



పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించాలని బీటెక్ రవి కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లిలో డ్రోన్ నిఘా







-అసాంఘిక కార్యకలాపాల నివారణకు ప్రత్యేక పర్యవేక్షణ

వేంపల్లె సెప్టెంబరు 12 (కదిలించే వార్త):

అసాంఘిక కార్యకలాపాల నియంత్రణలో భాగంగా వేంపల్లి పట్టణంలో డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా నిర్వహిస్తున్నట్లు సీఐ నరసింహులు తెలిపారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా డ్రోన్ నిఘా చేపట్టినట్లు పేర్కొన్నారు.కుప్పాలపల్లి రోడ్డు, వివేకానంద పాఠశాల ప్రాంతం, నడిపల్లి వాటర్ ట్యాంక్ పరిసరాలు, రాజీవ్‌నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా ప్రత్యేకంగా పర్యవేక్షించినట్లు సీఐ తెలిపారు.జూదం, మట్కా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ నరసింహులు హెచ్చరించారు.ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ విజిబుల్ పోలీసింగ్‌ను మరింత విస్తృతం చేస్తామని ఆయన తెలిపారు.

## మద్యం విషయంలో చంద్రబాబుది ద్వంద్వ వైఖరి

-ఒకవైపు మద్యం ప్రోత్సాహం.. మరోవైపు పింఛన్ సొమ్ముతో తాగుతున్నారంటూ వ్యాఖ్యలు

-రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయాలి: డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

వేంపల్లె సెప్టెంబరు 12 (కదిలించే వార్త):

ప్రభుత్వమే ఒకవైపు మద్యం విక్రయాలను ప్రోత్సహిస్తూ.. మరోవైపు కొంతమంది పింఛన్ సొమ్ముతో మద్యం తాగుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి విమర్శించారు. ఇది ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు.శనివారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మద్యపానం వ్యక్తిగతంగా, కుటుంబపరంగా, సామాజికంగా తీవ్ర నష్టాలకు దారితీస్తుందని పేర్కొన్నారు. మద్యపానం మన సంస్కృతికి విరుద్ధమని, మహాభారతంలో విదురుడు సైతం మద్యానికి దూరంగా ఉండాలని బోధించారని గుర్తుచేశారు. మహాత్మాగాంధీ సైతం మద్యపాన వ్యతిరేక ఉద్యమాన్ని ప్రోత్సహించారని తెలిపారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 47 ప్రకారం ప్రజల ఆరోగ్యానికి హానికరమైన మత్తు పదార్థాల వినియోగాన్ని నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. అయితే ప్రభుత్వాలు మద్యాన్ని ఆదాయ వనరుగా చూస్తూ, నిషేధం సాధ్యం కాదనే కారణంతో మద్యం విక్రయాలను ప్రోత్సహించడం సరైన విధానం కాదని తులసిరెడ్డి విమర్శించారు.సౌదీ అరేబియా, ఇరాన్, కువైట్, యెమెన్ తదితర దేశాల్లో మద్యపాన నిషేధం అమలవుతున్నప్పుడు మన దేశంలో, మన రాష్ట్రంలో ఎందుకు అమలు చేయలేమని ఆయన ప్రశ్నించారు. గుజరాత్‌లో 1960 నుంచి, బీహార్‌లో 2016 నుంచి సంపూర్ణ మద్యపాన నిషేధం



అమల్లో ఉందని తెలిపారు. మిజోరాం, నాగాలాండ్, లక్షద్వీప్‌లలోనూ నిషేధం అమలులో ఉన్న విషయాన్ని గుర్తుచేశారు. మద్యం ఆదాయం లేకపోతే ప్రభుత్వాలు మనుగడ సాగించలేవన్న వాదన అపోహ మాత్రమేనని అన్నారు. ప్రజలు మద్యానికి ఖర్చు చేసే డబ్బు కుటుంబ అవసరాలకు మళ్లితే వారి కొనుగోలు శక్తి పెరుగుతుందని, తద్వారా పన్నుల రూపంలో ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందని వివరించారు.రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోందని తులసిరెడ్డి ఆరోపించారు. "మండలానికి నాలుగు మద్యం షాపులు.. 40 బెల్ట్ షాపులు" అన్నట్టుగా మద్యం విధానం రూపొందిందని విమర్శించారు. దీనికి డ్రగ్స్, గంజాయి కూడా తోడవడంతో రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు.పేదలు, ప్రజల సంక్షేమంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. అక్టోబర్ 1 నుంచి వచ్చే ఏడాది సెప్టెంబరు 30 వరకు మద్యం దుకాణాల లైసెన్సులు పొడిగిస్తూ ప్రభుత్వం జారీ చేసిన 2026--27 మద్యం పాలసీ మార్గదర్శకాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు.సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువకుమార్‌రెడ్డి, వేంపల్లి మండల అధ్యక్షుడు రామకృష్ణ, వేముల మండల అధ్యక్షుడు వెంకటేశు, చక్రాయపేట మండల అధ్యక్షుడు రామాంజనేయరెడ్డి, కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, బద్రి, రాఘవయ్య, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు, బుల్లెట్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## గండి ఆలయ అభివృద్ధికి రూ.50,116 విరాళం

-అన్నదానానికి రూ.25 వేల విలువైన బియ్యం అందజేత

గండి సెప్టెంబరు 12 (కదిలించే వార్త):

గండి శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధికి కడప జిల్లా దేవదాయశాఖ నుంచి ప్రత్యేక అధికారిగా నియమితులైన శ్రీ సాయికుమారి శాశ్వత నిధికి రూ.50,116 విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని దేవస్థానం ఖాతాలో జమ చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.అదేవిధంగా ఎర్రమల సుబ్బారెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమానికి 275 కిలోల బియ్యాన్ని విరాళంగా అందజేశారు. ఆలయానికి విచ్చేసిన దాతలు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ సిబ్బంది వారికి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ అభివృద్ధి, నిత్య అన్నదాన కార్యక్రమాలకు భక్తులు, దాతలు అందిస్తున్న సహకారం అభినం దనీయమని ఆలయ అధి కారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్, పాలకమండలి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే పూజించాలి.

-ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ శ్రీ ప్రతాప్ స్వామి.

తిరుపతి కదిలించే వార్త 12 సెప్టెంబర్

తిరుపతిలో గంగమ్మ గుడి వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ శ్రీ ప్రతాప్ స్వామి, రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ ఆధ్వర్యంలో శనివారం తిరుపతిలోని తాతయ్యగుంట గంగమ్మ ఆలయం ఆవరణలో భక్తులకు ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ, విఘ్నేశ్వరుడి ఆరాధనలో భక్తితో పాటు ప్రకృతి పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారైన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమవుతున్నాయని, అందువల్ల ప్రతి కుటుంబం సహజ సిద్ధమైన మట్టి వినాయక ప్రతిమలనే ప్రతిష్ఠించి పూజించాలని పిలుపునిచ్చారు. గణపతి భక్తి అంటే కేవలం పూజలు చేయడం మాత్రమే కాదని, ప్రకృతిని కాపాడడం కూడా నిజమైన గణేశ సేవేనని పేర్కొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి పౌరుడి ధర్మమని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. గత 15 సంవత్సరాలుగా ఏకవీర సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా వేలాది మంది భక్తులకు ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.పీ. ఆనంద్, పురోహితుడు సురేష్ స్వామి, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, కొట్టే సుబ్రమణ్యం, కే.ఎన్. రాజా, లక్ష్మయ్య, చంగల్ రాయులు, ప్రవీణ్ తదితరులు



పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకల్లో నిబంధనలు పాటిద్దాం... భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిద్దాం. ఎస్పీ సుబ్బరాయుడు. కమిషనర్ ఎం. జయకృష్ణ.

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 12 సెప్టెంబర్



తిరుపతిలో వినాయక చవితి వేడుకల్లో నిబంధనలు పాటించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణ పిలుపునిచ్చారు. నిమజ్జనం రోజు విగ్రహాల ఊరేగింపు రూట్ మ్యాప్ ను శనివారం స్థానిక కచ్చపి ఆడిటోరియంలో ఎస్పి సుబ్బరాయుడు, కమిషనర్ ఎం.జయకృష్ణ, విద్యుత్ ఎస్.ఈ.చంద్రశేఖర్, నిమజ్జన కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, సభ్యులు కలసి ఆవిష్కరించారు. చవితి వేడుకల్లో నియామాలను ఉల్లగించకుండా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిద్దామని మండపాల నిర్వాహకులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరవాసులు అందరూ మట్టి విగ్రహాలను పూజించి, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని తెలిపారు. నగరంలో మండప నిర్వాహకులు అందరూ సమన్వయం పాటించి భక్తి శ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను నిర్వహించుకోవాలని తెలిపారు. తాము రూపొందించిన రూట్ మ్యాప్ ప్రకారం నిమజ్జనం కొరకు వినాయక సాగర్ కి విగ్రహాలు తీసుకు రావాలని తెలిపారు. మండప నిర్వాహకులు అందరూ నిమజ్జనం తేదీలను ముందుగానే తెలపాలని, ఆరోజే నిమజ్జనానికి రావాలని తెలిపారు. మద్యం సేవించడం వంటివి పూర్తిగా నిషేధం అని తెలిపారు. నిమజ్జనానికి మూడవ రోజు, ఏడరోజున సాగర్ లోను, ఆయా మార్గాల్లో అన్ని ఏర్పాట్లను చేపడుతున్నామని, భక్తులు, మండప నిర్వాహకులు చవితి వేడుకలు విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్పీ రవి మనోహర్ ఆచారి, డి ఎస్పీలు భక్తవత్సలం, కొండయ్య, నిమజ్జన కమిటీ సభ్యులు ఆర్సి మునికృష్ణ, గుండాల గోపి, నవీన్ కుమార్ రెడ్డి, వరప్రసాద్, మండపాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# సెలవు దినాల్లో పాఠశాలలు నిర్వహిస్తే సహించేది లేదు

-ఆర్ ఎస్ యు కడప జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర

కడప సెప్టెంబర్ 12 కదిలించే వార్త

ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ రెండో శనివారాలు, ఆదివారాలు, పండుగ సెలవు దినాల్లో పాఠశాలలు, జూనియర్ కళాశాలలను నిర్వహిస్తే సహించేది లేదని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ( ఆర్ ఎస్ యు) కడప జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర హెచ్చరించారు. శనివారం కడపలోని ఆర్ఎస్ యు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతో పాటు మానసిక ఉల్లాసం, విశ్రాంతి కూడా అవసరమని, ఇందుకోసం ప్రభుత్వం ప్రకటించిన సెలవు దినాలను విద్యాసంస్థల యాజమాన్యాలు గౌరవించాలని అన్నారు. రెండో శనివారం, ఆదివారం, పండుగ సెలవు దినాల్లో ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి కొన్ని ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు యథావిధిగా తరగతులు నిర్వహించడం సరికాదన్నారు. సెలవు దినాల్లో కూడా విద్యార్థులను విద్యాసంస్థలకు పిలిపించడం వల్ల వారిపై మానసిక ఒత్తిడి పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఒకవైపు విద్యార్థుల మానసిక ఆరోగ్యం, విశ్రాంతి, సమగ్ర అభివృద్ధిపై మాట్లాడుతుంటే మరోవైపు కడప నగరంలో కొన్ని విద్యాసంస్థలు సెలవు దినాల్లో కూడా తరగతులు నిర్వహిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ విద్యాసంస్థలపై కఠినంగా పర్యవేక్షణ నిర్వహించి, సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్న యాజ మాన్యాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే భావన విద్యార్థులు, తల్లిదండ్రుల్లో కలగకుండా పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు.ఇకపై సెలవు దినాల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు, జూనియర్




కళాశాలలు నిర్వహిస్తే ఆర్ ఎస్ యు ఆధ్వర్యంలో అడ్డుకుని విద్యార్థుల హక్కుల కోసం పోరాటం చేస్తామని రాఘవేంద్ర స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు కడప జిల్లా ఉపాధ్యక్షుడు జస్వంత్ కుమార్. జిల్లా కమిటీ సభ్యుడు ప్రవీణ్ నాయకులు చరణ్. భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య ఉద్యమాలతోనే హక్కులు సాధ్యం

-జాతి పోరాటంలో యువతను భాగస్వామ్యం చేయాలి

-మాల్గోవా వార్షికోత్సవం సభలో వక్తలు

కడప సెప్టెంబర్ 12: కదిలించే వార్త

ఐక్య ఉద్యమాలతోనే హక్కులు సాధ్యమని.జాతి ఐక్యతే అభివృద్ధికి సోపానమని మాల గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ( మాల్గోవా ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ అన్నారు.శనివారం కడప ఎర్రముక్కపల్లె లోని సి పి బ్రౌన్ గ్రంథాలయాలంలో మాల్గోవా మొదటి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామకృష్ణ మాట్లా డుతూ మాలలను అనేక కులాలు అవమాన పరుస్తున్న నేపథ్యంలో ఈ మాల్గోవా ఆవిర్భవించిందని చెప్పారు.మన తోటి సోదర కులం కూడా మాలలను అవమాన పరుస్తూ శత్రువులు గా చూస్తోందని వాపోయారు.మాలలందరూ సమైక్యంగా ఉంటే తప్ప తమ జాతిని రక్షించుకోలేమని చెప్పారు.ప్రతి ఒక్కరూ జాతి సమయాన్ని కేటాయించాలని హితవు పలికారు.మాల ఉద్యోగులకు ఏసమస్య వచ్చినా అసోసియేషన్ ముందుంటుదని భరోసా ఇచ్చారు ప్రపంచ మేధా వి డాక్టర్ భీం రావ్ అంబేద్కర్ వారసులుగా ఇతరులకు మార్గ దర్శకంగా ఉండాలని సూచించా రు.అన్ని కులాలకు భవనాలు ఉన్నాయని అయితే మాలలకు ప్రత్యేక భవనం లేక పోవడం బాధాకరమన్నారం మాల భవన నిర్మాణం జరితీరాలని చెప్పా రు.అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు విజయానంద్ మాట్లాడుతూ మాలలను అన్ని రంగాల్లో చైతన్య పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.తమ జాతి యువతీ యువకులు ఐఏఎస్, ఐపిఎస్ లాంటి ఉన్నత చదువులు చదివి అభివృద్ధి చెందాలని చెప్పారు. రాష్ట్ర ట్రజరర్ పి వెంకటేశ్వర్లు



మాట్లాడుతూ ఈ మధ్య కొంత మంది భారతరత్న, జాతిపిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమాన పరిచే విధంగా కుట్ర చేస్తున్నారని, అలాంటి వారిని తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇటీవల పదవీ విరమణ పొందిన డా.సి శారదమ్మ, సంయుక్త సంచాలకులు పశు సంవర్ధక శాఖ యు.రమేష్ పర్యవేక్షక ఇంజనీర్, జి ఎన్ ఎస్ ఎస్ , పి సూర్య ప్రకాష్ ,సబ్ రిజిస్ట్రార్ సహకార శాఖ మాల్గోవా కు చెందిన ఉద్యోగులను సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మర్రిపాటి నాగరాజు, జిల్లా ట్రెజరర్ అనిల్ కుమార్, అడ్వైసర్ ఏజీ దాము, ఉపాధ్యక్షులు పి సూర్య ప్రకాష్, కర్నూలు జిల్లా నాయకులు నాగరాజు, అడ్వకేట్ సంపత్ కుమార్, లెనిన్ ప్రసాద్, ఎన్ జీ ఓ జిల్లా అధ్యక్షుడు వి.గుర్రప్ప, మాల ఎన్ జి ఓ జిల్లా కోశాధికారి స్వతంత్ర బాబు, కార్య దర్శి దేవదత్తం, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి శంకరయ్య, చీకటి చార్లెస్ తదిత రులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ప్రసంగిస్తున్న రాష్ట్ర సి పి ఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్

కడప/విజయవాడ, సెప్టెంబర్ 12: కదిలించే వార్త

పి ఆర్టియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం విజయవాడలోని స్వాతంత్ర్య సమరయోధుల భవన్‌లో రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.ఎం.గిరిప్రసాద్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వి. కరుణానిధి మూర్తి, రాష్ట్ర అడిట్ కమిటి కన్వీనర్ డి.జి.నాథ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు, సిపిఎస్ రాష్ట్ర కన్వీనర్ గుజ్జల తిరుపాల్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమలు చేయాలని, టెట్ మోడల్ పేపర్లు విడుదల చేసి పరీక్షను ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలని, పిఆర్సి కమిటీ చైర్మన్‌ను నియమించి 30 శాతం ఐఆర్ మంజూరు చేయాలని తీర్మానించారు. అలాగే జి హెచ్ ఎం, ఎస్ ఏ పదోన్నతులను వెంటనే చేపట్టాలని, సమగ్ర శిక్ష సిబ్బంది వేతనాలు పెంచాలని, 2008, 1998 ఎంటిఎస్ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. జీపీఎఫ్ వడ్డీ జి.ఓ. విడుదల, 2025 మెగా డిఎస్సీ ఉపాధ్యాయుల సిపిఎస్ మొత్తాలను ఖాతాల్లో జమ




చేయడం, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు క్లియర్ చేయడం, మహిళా ఉపాధ్యాయుల చైల్డ్ కేర్ లీవ్ పరిమితి తొలగించడం, మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించడం వంటి పలు తీర్మానాలను 6 లైన్ల వార్తగా కూడా మార్చవచ్చు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హైవే పెట్రోలింగ్ ముసుగులో దోపిడీ ఇద్దరు అరెస్ట్

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 12



హైవే రూట్ పెట్రోలింగ్ పోలీసులమంటూ బెదిరింపులకు పాల్పడి దోపిడీకి ఒడిగట్టిన ఇద్దరు నిందితులను శనివారం పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. బెంగళూరుకు చెందిన ఐచర్ వాహన డ్రైవర్లను నిందితులు అడ్డుకున్నారు. గంజాయి కేసులు పెట్టి జైలుకు పంపుతాం అంటూ ఫైబర్ లాఠీతో బెదిరించి, వారి వద్ద నుంచి ఒక మొబైల్ ఫోన్‌ను లాక్కున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు బి.మఠం పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 139/2026 గా కేసు నమోదు చేశారు. అందిన విశ్వసనీయ సమాచారం మేరకు మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో మైదుకూర్ సీఐ శివశంకర్ సూచనల మేరకు పోలీసులు విచారణ చేపట్టారు. కడపకు చెందిన పాలకీర్తి కిరణ్, ఆయన బంధువు పాలకీర్తి శ్యామ్ బాబులను లింగాలదిన్నె పల్లె క్రాస్ రోడ్ వద్ద శనివారం పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి ఒక కారు, శామ్‌సంగ్ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, నిందితులను కోర్టులో హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడి, అరెస్టు పరిణామాలలో, బ్రహ్మంగారిమఠం ఎస్ఐ శివప్రసాద్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పప్పులో బల్లి.. మైదుకూరులో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం!

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 12



మైదుకూరు మండలంలోని జీవి సత్రం హైస్కూల్‌లో స్మార్ట్ కిచెన్ నిర్వాహకుల నిర్లక్ష్యం వల్ల విద్యార్థులకు వడ్డించిన పప్పులో బల్లి పడటం అత్యంత బాధాకరమని వైఎస్సార్సీపీ మైదుకూరు నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు సురక్షితమైన ఆహారం అందించడంలో ప్రభుత్వ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కలుషిత ఆహారం తిని ముగ్గురు విద్యార్థులు వాంతులు, విరోచనాలతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారని తెలిపారు. ఈ ఘటనను బయటకు రానివ్వకుండా పాఠశాల వద్దకే వైద్యులను పిలిపించి చికిత్స అందించారనే ఆరోపణలపై తక్షణమే సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "పేద విద్యార్థుల ఆరోగ్యాలతో ఆటలాడే హక్కు ఎవరికీ లేదు. పప్పులో బల్లి పడేంతగా పర్యవేక్షణ కొరవడటం అధికారుల అశ్రద్ధకు నిదర్శనం. ఘటనను దాచిపెట్టే ప్రయత్నం చేయకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని స్పష్టం చేశారు. గత కొంతకాలంగా రాష్ట్రంలోని పలు వసతి గృహాల్లో కలుషిత ఆహార ఘటనలు పునరావృతమవుతున్నా ప్రభుత్వం పాఠాలు నేర్చుకోకపోవడం దురదృష్టకరమన్నారు. "నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ గారూ... పేద విద్యార్థుల ఆరోగ్యంపై మీ ప్రభుత్వానికి ఎందుకింత నిర్లక్ష్యం? భోజనంలో బల్లి పడితే బాధ్యత ఎవరిది?" అని ప్రశ్నించారు. జీవి సత్రం హైస్కూల్ ఘటనపై తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, రోజువారీ భోజన నాణ్యతను పరిశీలించేందుకు ప్రత్యేక పర్యవేక్షణా వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం తరఫున పోరాటం ఆపేది లేదని బాలకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.

## అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం

-పేదల అభ్యున్నతే కోసం ఏపీ సీఎం చంద్రబాబు లక్ష్యం

-ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి



చిత్తూరు కదిలించే వార్త 12 సెప్టెంబర్

చిత్తూరు జిల్లా పలమనేరులో అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొన్నారు.. దీనికి అనుగుణంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్నారని వారు తెలిపారు. ఎన్నడూ లేని విధంగా పలమనేరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధే ఇందుకు నిదర్శనగా నిలిచిందని తెలియజేశారు. శనివారం పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని గంటావూరులో నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి.. కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ప్రజా సంక్షేమం కోరి కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికెళ్ళి ప్రజలకు అందించారు. అలాగే స్థానికంగా నెలకొన్న సమస్యలను ఆ ప్రాంత ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కార మార్గాలు కూడా చూపారు. ఈ క్రమంలో గంటా ఊరులో ఎంపీ, ఎమ్మెల్యేలకు ప్రజలు కర్పూర హారతులతో బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా పలమనేరు మున్సిపాలిటీ పరిధిలో సుమారు తొమ్మిది కోట్ల రూపాయల విలువచేసే పలు అభివృద్ధి, సంక్షేమ ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే పల్లె ప్రాంతాల సమగ్ర ప్రగతి, గ్రామీణ వికాసం సాధ్యమవుతుందన్నారు. ఇందులో భాగంగానే పలమనేరు నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, ఉపాధి అవకాశాల పెంపుదల, వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయడం ద్వారానే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేసినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం, ప్రతి ఇంటికీ రక్షిత తాగునీరు అందించే జల్ జీవన్ మిషన్ పనుల వేగవంతం చేసామని వారు పేర్కొన్నారు.

## శిల్పారామం లో హస్తకళ మేళా ప్రారంభించిన ఎంపీ ప్రసాద్ రావు. ఎమ్మెల్యే నాని





తిరుపతి రూరల్ కదిలించే వార్త 12 సెప్టెంబర్

తిరుపతి రూరల్ లో శిల్పారామం, తిరుపతి ఘనంగా "గాంధీ శిల్ప బజార్" హస్తకళల మేళా తిరుపతి శిల్పారామంలో "గాంధీ శిల్ప బజార్ హస్తకళల మేళాను తేదీ12 నుంచి 18 వరకు శిల్పారామంలో ఏర్పాటు చేశారు ఎమ్మెల్యే పులివర్తి నాని శాసనసభ్యులు చంద్రగిరి, చిత్తూరు దగ్గమల్ల ప్రసాద్ రావు. పార్లమెంట్ సభ్యులు చిత్తూరు మరియు పసుపులేటి హరిప్రసాద్ చైర్మన్ హస్తకళ ఆంధ్ర ప్రదేశ్ ప్రారంభించారు. హస్తకళ కళాకారులు ఉత్పత్తులు కొనడం ద్వారా వారి ఆర్థికము ఆదుకోవటం మరియు హస్తకళ అభివృద్ధి దోహదం చేస్తుంది అని వక్త పేర్కొన్నారు

# కమల్ అమృత్ వాణి-255



పరోపకారసిద్ధ్యర్థం యస్య జీవనమర్పితమ్ ।
తస్య జన్మ సఫలం ప్రోక్తం లోకహితాయ కేవలమ్ ॥
తాత్పర్యం.
మన జీవితం కేవలం మన కోసమే కాదు,మన చుట్టూ ఉన్నవారి జీవితాల్లో వెలుగు నింపడానికి కూడా.ఒకరికి అందించిన చిన్న సహాయం వారి జీవితంలో గొప్ప మార్పుకు కారణం కావచ్చు.పరోపకారం అంటే సంపదను పంచడమే కాదు,సమయం, జ్ఞానం, ఓదార్పు, అవకాశాన్ని పంచడమూ పరోపకారమే. ఎదుటివారి కన్నీటిని తుడిచే చేయి వెయ్యి మాటలకంటే గొప్పది.లోకహితానికి ఉపయోగపడిన జీవితం నిజంగా ధన్యమైనది. -కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శ్రీవారి బ్రహ్మోత్సవాల ఆహ్వానం

-ఆహ్వాన పత్రిక అందజేసిన టీటీడీ చైర్మన్, ఈవో



తిరుమల కదిలించే వార్త 12 సెప్టెంబర్

తిరుమల శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును టీటీడీ ఘనంగా ఆహ్వానించింది. ఈ మేరకు అమరావతిలోని ముఖ్యమంత్రి నివాసంలో టీటీడీ బోర్డు ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు, బోర్డు సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ, శ్రీమతి పనబాక లక్ష్మీ, శ్రీమతి జానకిదేవి, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి శ్రీవారి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా టీటీడీ వేద పండితులు ముఖ్యమంత్రికి వేదాశీర్వచనం అందించారు. అనంతరం శ్రీవారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, భద్రతా చర్యలు తదితర అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీటీడీ ఛైర్మన్, ఈవోలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ వేద పండితులు, అర్చకులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## టీటీడీకి రూ.కోటి విరాళం భక్తుడు బెంగళూరు. దయానంద

తిరుమల కదిలించే వార్త 12 సెప్టెంబర్



తిరుమల ఆదనపు ఈవో కార్యాలయంలో బెంగుళూరుకు చెందిన శ్రీ గిరియప్ప దయానంద అనే భక్తుడు టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.50 లక్షలు, శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.50 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం చెక్కులను అందజేశారు.

## టీడీపీ కార్యకర్త కుటుంబానికి అండగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

-ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆలకుంట రాము
-5.03లక్షల రూపాయల చెక్కును సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించిన ఎమ్మెల్యే
-రాము ఇంటికి స్వయంగా వెళ్లి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే
-పిల్లల్ని ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చదివించేలా చర్యలు తీసుకుంటామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 12 :



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అండగా నిలిచారు. నగరంలోని 41వ డివిజన్, యువజన కాలనీకి చెందిన ఆలకుంట రాము తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక టిడిపి నాయకులు ఆర్థికంగా అండగా నిలిచేందుకు సీఎంఆర్ఎఫ్(జవీ=ఖీ) ద్వారా దరఖాస్తు చేయించారు. ఇంతలో పరిస్థితి విషమించి రాము చనిపోయారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేకంగా చొరవ తీసుకుని సీఎంఆర్ఎఫ్ చెక్కు వచ్చేలా చేశారు. మొత్తం 5.03లక్షల రూపాయల చెక్కును స్వయంగా రాము ఇంటికి తీసుకెళ్లి.. రాము సతీమణి సంగమ్మకు అందజేశారు. ముందుగా సంగమ్మతో పాటు పిల్లలను పలుకరించారు. రాము మృతి చెందడం చాలా బాధాకరమని.. పార్టీ కోసం బాగా పని చేసేవాడన్నారు. ప్రస్తుతం సీఎంఆర్ఎఫ్ ద్వారా మీకు కొంత ఆర్థికంగా అండగా ఉండేలా చూశామని.. భవిష్యత్ లో ఏకష్టం వచ్చినా నాతో పాటు పార్టీ ఉంటుందన్నారు. పిల్లల చదువుల గురించి ఆరా తీయగా.. వారు ధర్మవరంలో చదువుతున్నట్టు చెప్పారు. ఈ విషయాన్ని ఎన్టీఆర్ ట్రస్ట్ ఛైర్మన్ నారా భువనేశ్వరి దృష్టికి తీసుకెళ్లి.. ట్రస్ట్ ద్వారా చదివించేలా చూస్తామన్నారు. మీకు ఏ అవసరం ఉన్నా నేను అండగా ఉంటానని.. అధైర్య పడవద్దని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ టిడిపి నాయకులు పెద్ద మారప్ప, వడ్డే భవాని, వడ్డే వెంకటేష్, కదిరప్ప, సీనా, వెంకటరాముడు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన వంతంగా ముగిసిన ఆదిత్య యూనివర్సిటీ వేద-2కె 26



గండేపల్లి సెప్టెంబర్ 12 (కదిలించే వార్త)

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినం ఇంజనీర్స్ డే పురస్కరించుకుని 11,12 తేదీలలో నిర్వహించిన వేద.2కె 26 విజయవంతంగా ముగిసిందని డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాస రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు.వేద 2కె26 విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.వివిధ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విజేతలకు జ్ఞాపిక ప్రశంసా పత్రాలు నగదు బహుమతులు అందజేశారు.వేద 2కె 26 లో పాల్గొన్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఆదివారం సోమవారం వినాయక చవితి పర్వదినం సందర్భంగా వేద టెక్ ఫెస్ట్ ను 11,12 తేదీల్లో నిర్వహించడం జరిగిందని,జాతీయ స్థాయిలో నిర్వహించిన వేద విజ్ఞాన కాంతులు వెదజల్లుతూ విజయవంతంగా సంతృప్తి కరంగా ముగిసిందనీ ఆనందం వ్యక్తం చేశారు.వేద కో.ఆర్డినేటర్ డా.డి.కిషోర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న వివిధ యూనివర్సిటీల నుంచి 10600 కు పైగా రిజిస్ట్రేషన్స్ చేయడం ఆనందదాయకం అని వివిధ కళాశాలల నుండి విచ్చేసిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు అందుకు సహకరించిన యాజమాన్యాలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా.జి.సురేష్, ప్రో.వైస్ ఛాన్సలర్లు డా. ఎస్.రామశ్రీ, డా.ఎ.రమేష్, వివిధ విభాగాల డీన్ లు,వివిధ విభాగాధిపతులు,గ్రంథాలయాధికారి విధ్యార్థి.కో.ఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు. రెండో రోజు సైతం అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరు కాగా క్యాంపస్ అంతా ఉత్సాహపూరిత వాతావరణం నెలకొంది.

# ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని వ్యక్తి జగన్ రెడ్డి







-అలాంటి వ్యక్తి మంత్రి లోకేష్ పై ఆరోపణలు చేస్తున్నాడు.. ఎమ్మెల్యే దగ్గుపాటి
-నీరు ప్రగతి పార్క్ వద్ద 80లక్షలతో సీసీ రోడ్డుకు భూమి పూజ
-త్వరలో 350 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభిస్తామన్న ఎమ్మెల్యే

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 12 :

ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని వ్యక్తి జగన్ రెడ్డి అని అలాంటి వ్యక్తి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పై ఆరోపణలు చేస్తున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం నగరంలోని శ్రీనగర్ కాలనీ లో ఉన్న నీరు ప్రగతి పార్క్ సర్కిల్ వద్ద 80 లక్షలతో సీసీ రోడ్డుకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో 1300 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసామన్నారు. 250 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక వసతులు కల్పించామన్నారు. గత ఐదేళ్లలో ఎక్కడా కూడా రోడ్లు డ్రైనేజీలు వేసిన పాపాన పోలేదన్నారు. కనీసం కాలువలు శుభ్రం చేసిన పరిస్థితి కూడా లేదన్నారు. కేవలం ఏదో చేస్తున్నామని చెప్పి మభ్యపెట్టి దొంగ బిల్లులు చేసుకున్నారని విమర్శలు చేశారు. ఒక్క శ్రీనగర్ కాలనీలోనే రెండు కోట్ల రూపాయలతో రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. మరో 80 లక్షలు రూపాయలతో నేడు సిసి రోడ్డుకు భూమి పూజ చేసామన్నారు. శ్రీనగర్ కాలనీ రూపురేఖలు మారుస్తున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి పేర్కొన్నారు. గత 15 ఏళ్లుగా పెండింగ్లో ఉన్న రోడ్లన్నీ నిర్మించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరో 350 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. కేవలం ఈ రెండేళ్లలోనే 600 కోట్ల రూపాయలతో నగరంలో అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేటాయించారన్నారు. మరోవైపు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేశారన్నారు. 16,347 పోస్టులను 150 రోజుల్లోనే భర్తీ చేశారన్నారు. అత్యంత పారదర్శకంగా మెగా డీఎస్సీ జరిగితే వైసిపి నాయకులు అందులో అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు చేస్తున్నారన్నారు. దీనిపై మంత్రి నారా లోకేష్ బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరినప్పటికీ వైసీపీ నాయకులు రాలేదన్నారు. పొద్దున లేచినప్పటి నుంచి డీఎస్సీ మీద ఆరోపణలు చేస్తూ బురదచల్లుతున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి నాయకులు బుగ్గయ్య చౌదరి, కోనంకి గంగారం, సరిపుటి రమణ, సంగా తేజస్విని, రాజారావు, గోళ్ళ సుధాకర్ నాయుడు, సాకే లక్ష్మీనరసింహ,అపొట్లూరి కేశవ నాయుడు, కృష్ణకుమార్, నెట్టెం బాలకృష్ణ, చేపల హరి, గోపాల్ గౌడ్, శ్రీవర్ధన్, మల్లెల దుర్గేష్, గోనుగుంట్ల అమర్నాథ్, పాటిల్ మధు కుమార్, ముకేష్, దాడి రమేష్, బండి కాశి, కదిరప్ప, రమాదేవి, సుజాతమ్మ, అయేషా నేహా, దాసరి చంద్రకళ, ప్రశాంతి, అలివేలమ్మ, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా మట్టి వినాయకున్నే పూజించాలి







-పర్యావరణ పరిరక్షణ కోసం పిలుపునిచ్చిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
-శావ్ డైరెక్టర్ బొమ్మినేని శివ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ
-ఇంటింటికీ వెళ్లి మట్టి విగ్రహం, పూలమొక్కను అందజేసిన ఎమ్మెల్యే
-4వేల విగ్రహాలు పంపిణీ చేసిన శివను ప్రత్యేకంగా అభినందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 12 :

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. శావ్ డైరెక్టర్ బొమ్మినేని శివ ఆధ్వర్యంలో 25వ డివిజన్ హౌసింగ్ బోర్డ్ లో ఆయన మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. 25వ డివిజన్ లో ఎమ్మెల్యే స్వయంగా ఇంటింటికి వెళ్లి మట్టి వినాయక విగ్రహాలను, ఒక పండ్ల మొక్కను అందజేశారు. పర్యావరణ పరిక్షణపై అవగాహన కల్పిస్తూ.. మట్టి విగ్రహాలను పూజించాలని సూచించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ వినాయక చవితి అంటే ప్రతి ఇంట, ప్రతి వాడలో ఘనంగా జరిగే భారీ పండుగ అన్నారు. అయితే చాలా మంది ఆకర్షణీయంగా ఉంటాయని ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహాలను పూజించడం అలవాటుగా మార్చుకున్నారన్నారు. ఈ విగ్రహాలను నిమజ్జనం చేస్తే అక్కడ నీరు మొత్తం కలుషితమవుతుందన్నారు. ఇది పర్యావరణానికి హాని కల్గిస్తుందన్నారు. అందుకే మన సాంప్రదాయం ప్రకారం మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలన్నారు. శావ్ డైరెక్టర్ బొమ్మినేని శివ 4వేల మట్టి విగ్రహాలు పంచి పర్యావరణానికి మేలు చేస్తున్నారన్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి నాయకులు రాజారావు, చేపల హరి, సాకే లక్ష్మీనరసింహ, తొండపునాటి రమేష్, అర్షదుల్లా, బాలాంజనేయులు, సున్నం శ్రీనివాసులు, రంగా, మణిరవి, పుల్లన్న, నల్లాని మనోహర్, గోపాల్, జాఫర్, హరీష్ రెడ్డి టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం మార్స్ కంప్యూటర్స్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

-సీఐ సూర్య అప్పారావు,ఎస్ఐ రామలింగేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ
-రంగు వినాయక విగ్రహాలు వద్దు.. మట్టి వినాయక విగ్రహాలు ముద్దు
-సీఐ బి ఎస్ అప్పారావు

ఏలేశ్వరం సెప్టెంబర్ 12 (కదిలించే వార్త)



కాకినాడ జిల్లా ఏలేశ్వరం పట్టణంలో మార్స్ కంప్యూటర్స్ అధినేత అడపా దుర్గారావు ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు,ఏలేశ్వరం ఎస్సై రామలింగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మార్స్ కంప్యూటర్స్ ఆధ్వర్యంలో 1008 మట్టి వినాయక విగ్రహాలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సీఐ బి సూర్య అప్పారావు మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్న మార్స్ కంప్యూటర్స్ అధినేత అడపా దుర్గారావును అభినందించారు.ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు."రంగు వినాయక విగ్రహాలు వద్దు.. మట్టి వినాయక విగ్రహాలు ముద్దు" అని తెలిపారు.వినాయక చవితి ఉత్సవాల్లో ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు.మార్స్ కంప్యూటర్స్ అధినేత అడపా దుర్గారావు మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు.ప్రకృతిని పరిరక్షించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రయాగమూర్తి ప్రగడ, కోరాడ శ్రీనివాస్, అలంకారం టైలర్ రాజు,శివాజీ మాస్టారు,నల్లమిల్లి కృష్ణబాబు,జి సత్యనారాయణ,కటకం కిరీటి, ఉడతల రమణారావు,బుర్రి యశ్వంత్,వాగు సూర్యకుమారి, విజయ,పెన్నాడ మానస, ప్రియాంక, బ్లెస్సీ, మంజుల అనంతలక్ష్మి, అరుణ, గోళ్ల విజయ్, సతీష్, వాగు సాయి, లక్కీ, అఖిల్, గంప చరణ్, మార్స్ కంప్యూటర్స్ విద్యార్థులు, పలువురు భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# పేదవాడి ఇంటికే సీఎం సాయం

-ఇర్రిపాక బాధితుడికి 63 వేల సహాయనిధి చెక్కు అందజేసిన జ్యోతుల నవీన్

జగ్గంపేట సెప్టెంబర్ 12 (కదిలించే వార్త):

జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామానికి చెందిన పప్పుల నూకరాజు (తాతబాబు) కు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన 63,275 రూపాయల చెక్కును కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జగ్గంపేట అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ శనివారం లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి అందజేశారు.ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ పేదల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో పేదవాడికి వైద్యం భారం కాకూడదనే లక్ష్యంతో పని చేస్తున్నామని చెప్పారు.గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన సీఎం సహాయనిధికి కూటమి ప్రభుత్వం మళ్ళీ ప్రాణం పోసిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి తక్షణ సాయం అందేలా చేస్తున్నామని తెలిపారు. ఇర్రిపాకకు చెందిన నూకరాజు అనారోగ్యంతో దరఖాస్తు చేయగానే ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చొరవతో వెంటనే చెక్కు మంజూ రయ్యేలా చర్యలు తీసుకున్నామని వివరించారు.ఇంటి వద్దకే వచ్చి సహాయం అందిం చడం పట్ల లబ్ధిదారుడి కుటుంబం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే నెహ్రూ, జ్యోతుల నవీన్ కు ధన్యవాదాలు తెలిపింది.కార్యక్రమంలో పంతం సత్యనా రాయణ, జ్యోతుల సత్యమూర్తి, కోండ్రపు సూరిబాబు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరగాలి

-జగ్గంపేట బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల కృష్ణ వర్మ

జగ్గంపేట సెప్టెంబర్ 12 (కదిలించే వార్త)

కాకినాడ జిల్లా జగ్గంపేటలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల కృష్ణ వర్మ శనివారం సాయంత్రం ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో హిందువులు అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ వినాయక చవితి అని అన్నారు. వినాయక మండపాలలో హిందూ సాం స్కృతిక గీతాలు, భక్తి గేయాలనే వినిపించాలని, వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని పిలుపుని చ్చారు.మండపాల వద్ద సినిమా పాటలు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా వేడుకలు జరగాలని సూచించారు.అంతేకాకుండా, పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ప్రతిష్ఠించి, పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని కోరారు. యువత సనాతన ధర్మాన్ని, హిందూ సాంస్కృతిక వైభవాన్ని చాటేలా వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు



# ఆదిత్య యూనివర్సిటీలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం





**-పాల్గొన్న డా.ఎన్.సతీష్ రెడ్డి**

**గండేపల్లి సెప్టెంబర్ 12 (కదిలించే వార్త)**

ఆదిత్య యూనివర్సిటీ క్యాంపస్ నందు శ్రీ శారద రామకృష్ణ సేవా సమితి పెదబ్రహ్మదేవం సభ్యుల ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో. ఛాన్సలర్.డా.ఎమ్.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పూజకు అందరూ మట్టివినాయక ప్రతిమలను వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలి అని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రో.ఛాన్సలర్. డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి సంబంధమైన వినాయక చవితి పర్యావరణ హితం అయిన మట్టి వినాయక ప్రతిమలను ఉపయోగించి అందరూ పర్యావరణాన్నికాపాడాలని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో,రసాయనాలతో కూడిన వివిధ రారంగులు ఉపయోగించి తయారు చేసిన విగ్రహాలు వాడటం వల్ల అదినీటిలో తొందరగా కరగకుండా అనేక అనర్థాలకు హేతువు అవుతున్నాయని నీరు, వాతావరణంకలుషితం అవుతుంది. తద్వారా అనేక రోగాలు వ్యాప్తి చెందుతున్నాయి అన్నారు. శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో సమితి సభ్యులు, మరియు ఆదిత్య యూనివర్సిటీ సిబ్బంది సహకారంతో గత 20 సంవత్సరాల నుండి ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ చేస్తూ కరపత్రాలద్వారా ప్రజల్లో అవగాహన కలిపించడానికి కృషి చేస్తున్న సభ్యులను డా.ఎన్.సతీష్ రెడ్డి, డా.ఎం.ఎస్.రెడ్డి అభినందించారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరుబాధ్యతతో పర్యావరణ పరిరక్షణకు నడుం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా.జి.సురేష్, డీన్.డా.సంజీవరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ .ఎ.వి.బి.ఎస్.శర్మ, పున్నం నాగేశ్వరావు,సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్, సభ్యులు జి.ప్రకాశరావు, తొగరు శ్రీనివాస్, కూనిరెడ్డి శ్రీనివాస్ యశ్వంత్,జి.వెంకటేష్, వి.పల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన హ్యాపీ చిల్డ్రన్ స్కూల్ విద్యార్థులు







**జగ్గంపేట సెప్టెంబర్ 12 (కదిలించే వార్త)**

పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు హ్యాపీ చిల్డ్రన్ స్కూల్ విద్యార్థులు వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని కోరుతూ మల్లిసాల రాజపూడి, వెంగయ్యమ్మపురం గ్రామాల్లో విద్యార్థులు ర్యాలీలు నిర్వహించారు.మట్టి విగ్రహాలను పూజిద్దాం -- పర్యావరణాన్ని కాపాడుదాం" అంటూ నినాదాలు చేస్తూ విద్యార్థులు గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సుమారు 200 మట్టి వినాయక విగ్రహాలను ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు.మట్టి వినాయక విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని విద్యార్థులు గ్రామస్తులకు వివరించారు.విగ్రహాలను స్వీకరించిన గ్రామస్తులు, పెద్దలు హ్యాపీ చిల్డ్రన్ స్కూల్ విద్యార్థులు చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమాన్ని అభినందించారు. చిన్నతనం నుంచే విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం, సామాజిక బాధ్యతను పెంపొందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో మంచి ఆలోచనా విధానాన్ని పెంపొందించి, భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేందుకు దోహదపడతాయని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ చిల్డ్రన్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో సప్తగిరిషూనీ కి స్వరార్చన







**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 12 :**

సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి సప్తశనివారల వ్రతం అనంతరం వైభవంగా కళ్యాణోత్సవం జరిగినది ఈరోజు తొమ్మిదో వారం జి0 ఆర్ ఫంక్షన్ హాల్ నందు కార్యక్రమం అద్భుతంగా జరిగినది ఘంటసాల ఆరాధన సమితి వ్యవస్థాపకులు పాలసముద్రం నాగరాజు బృందం చక్కగా అన్నమయ్య కీర్తనలు సంకీర్తన చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఆర్ఓ మాలోల పాల్గొన్నారు.

ఒకపక్క నాగరాజు స్వామి దంపతులు ,బాలాజీ స్వామి కళ్యాణ్ జరుగుతుండగా ఒకపక్క చక్కగా సంకీర్తన కార్యక్రమం జరిగింది అనంతరం నారాయణ సేవ జరిగినది కార్యక్రమానికి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ ఎస్కేయూ పూర్వ రిజిస్టర్ సుధాకర్ బాబు శ్రీదేవి పద్మ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తి రుక్మిణి కెవిఎస్ ప్రకాష్ శేష ఫణి శర్మ ఆర్థిక సాయం చేశారు

# ఎంతో వైభవంగా ఉచిత మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం









● **ఆళ్లగడ్డ రాము M com ఆలయ ధర్మకర్త శ్రీ సీతారామాంజనేయ దేవస్థానం**

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 12 :**

అనంతపురం స్థానిక శ్రీనివాస్ నగర్ లో గల శ్రీ సీతారామాంజనేయ దేవస్థానం లో ఉచిత మట్టిలో పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ అనంతపూర్ డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్ డిఆర్ఓ మలోల చేతుల మీదుగా ఉచిత మట్టి పంపిణీ వినాయకుల కార్యక్రమం జరిగింది. డిఆర్ఓ మాట్లాడుతూ శ్రీవారి సేవకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అలాగే మా తరపున కూడా వారికి రాబోయే కాలంలో సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఆలయ ధర్మకర్త ఆళ్లగడ్డ రాము మాట్లాడుతూ ముందుగా ఎన్ని పనులు ఉన్నా మనకోసం వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు మీతో పాటు సభ్యులు రాంప్రసాద్ మహేంద్ర అనిల్ ప్రసాద్ ప్రకాష్ శివ ముఖేష్ సాయి నాగరాజు సురేష్ సంతోషం తదితరులు పాల్గొన్నారు మీ ఆళ్లగడ్డ రాము వీ ఆశీవ ఆలయ ధర్మకర్త శ్రీ సీతారామాంజనేయ దేవస్థానం శ్రీనివాస్ నగర్ అనంతపురం.

# రాజీమార్గమే రాజమార్గం 60 కేసులు పరిష్కారం 27 లక్షల పరిహారం లక్ష జరిమానా

**కడప, కదిలించే వార్త, సెప్టెంబర్ 12 :**

రాజీమార్గమే రాజమార్గం 60 కేసులు పరిష్కారం 27 లక్షల పరిహారం లక్ష జరిమానా విధింపు మూడవదనపు మేస్టేట్ శ్రీ విజయలక్ష్మి సారథ్యంలో కడప నేషనల్ మెగా లోక్ అదాలత్ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లా కోర్టు నందు మెగా లోక్ అదాలత్ ఘనంగా నిర్వహించినట్లు మూడవ అదనపు మెజిస్ట్రేట్ మరియు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్చార్జి జడ్జి శ్రీ విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు వివిధ కేసులలో 28 లక్షల పరిహారం అందించడం జరిగినది పరిష్కరించదగిన క్రిమినల్ కేసులలో లక్ష రూపాయల మేర జరిమానా విధించి కేసులను పరిష్కరించడం జరిగినది ఈ కేసుల పరిష్కారానికి సహకరించిన న్యాయవాదులకు మరియు కక్షిదారులకు మరియు సభ్యులకు ఒక ప్రకటనలో విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు పై కార్యక్రమానికి న్యాయవాద సభ్యులుగా రంగ బాలాజీ, మరియు కేఎల్ రాజు సభ్యులుగా వ్యవహరించారు.



## ఎగులమ్మ ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం



**జగ్గంపేట,సెప్టెంబరు 12 (కదిలించే వార్త):**

జగ్గంపేట మండలం రామవరం పుష్కర కాలువ వద్ద వెలసిన ఎగులమ్మ ఆలయంవద్ద శనివారం భారీ అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. అడపా వారి అడపచుగా పిలవబడే శ్రీ ఎగులమ్మ వార్షిక జాతర మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అమ్మవారి గరగలను గ్రామంలో ఊరేగించి జాతరను చేశారు. అనంతరం గ్రామంలోని భక్తులు అమ్మవారికి చీర, సారెలను సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్న సంతర్పణ నిర్వహించడంతో రామవరం, జగ్గంపేట, బురుగుపూడి, గోనేడ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు.

## చంటిబాబు పల్లె క్రాంతి పేరుతో సొంత పంచాయతీ కి ఎల్ ఈ డి లైట్లు








**జగ్గంపేట సెప్టెంబర్ 12 (కదిలించే వార్త)**

జగ్గంపేట మండలం గుర్రప్పాలెం పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి ప్రజల అవసరార్థం తన సొంత నిధులతో రెండు లక్షల రూపాయలతో (ఎల్ఈడి) లైట్లు, వేయిస్తున్న స్వర్గీయ పడాల చంటిబాబు కుమారులు.గుర్రంపాలెం పంచాయతీ అభివృద్ధి ప్రదాత స్వర్గీయ పడాల చంటిబాబు 40వసంతాల పైబడి ప్రజలందరినీ తన కుటుంబ సభ్యులుగా చూసుకున్న మానవతావాది స్వర్గీయపడాల చంటిబాబు.కాని ఆయన మన మధ్య లేకపోయినా ఆయన చేసినటువంటి సేవని మార్గంగా ఎంచుకొని తన కుమారులు కూడా ప్రజలలో మమేకమై ముందుకు సాగుతున్నారు.చంటిబాబు స్వర్గస్తులై 8 వసంతాలు పూర్తయిన ఇంకా ఆయన ప్రజల మనసులో చెరగని ముద్ర వేసుకున్న సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం ఊరికి పంచాయతీ మొత్తం వారి కుమారులు భగవాన్, బాలాజీ, తమ సొంత నగదు 2లక్షల రూపాయల తో ఎల్ఈడి లైట్లు వేయించడం జరిగింది.

## ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల సమావేశంలో

**-ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మంద ఓబులేసు**

**విజయవాడ, కదిలించే వార్త, సెప్టెంబర్ 12 :**



విజయవాడ గాంధీనగర్ ప్రెస్ క్లబ్ నందు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల సమావేశంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మంద ఓబులేసు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఇరు రాష్ట్రాల సమన్వయకర్త పోరుపోగి వెంకటేశ్వరరావు రాష్ట్ర అధ్యక్షులుగా తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ఎస్సీలకు జరుగుతున్న అన్యాయాలపై ఎస్సీ వర్గీకరణ పై ఎన్నో ఉద్యమాలు చేసిన ఆయన కుటుంబం లో కుమార్ని పొట్టన పెట్టుకున్న కృష్ణలంక సీఐ నాగరాజు పై ఎస్సీ ఎస్టీ యాక్ట్ కేసులో అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రాష్ట్రంలో జరుగుతున్న ఇలాంటి దాడులను ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అరికట్టాలని లేని పక్షాన ప్రభుత్వం పై తిరుగుబాటు చేస్తామని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిస్తామని ఈ సమావేశంలో ఓబులేసు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ముఖ్య నాయకులు ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి తదితర నాయకులు పాల్గొన్నారు

## విద్యుత్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటీకరించొద్దు: సిఐటియు జిల్లా కమిటీ డిమాండ్

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 12 :**



విద్యుత్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రభుత్వ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, సిఐటియు అనంతపురం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు అనంతపురం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వందలాది మంది కార్మికులు, యూనియన్ నాయకులు పాల్గొని, ఆర్టీసీ ప్రైవేటీకరణ వల్ల ప్రజలకు కలిగే నష్టాలు, ప్రైవేట్ వ్యక్తులకు జరిగే లాభాలను, ప్రజా రవాణాలో ఆర్టీసీ ప్రాధాన్యతను ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్, ఆర్టీసీ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ యూనియన్ గౌరవాధ్యక్షులు గోపాల్ మాట్లాడుతూ, ప్రజలకు 75 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఆర్టీసీని ప్రైవేటీకరణ వైపు నెట్టడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, వికలాంగులకు రాయితీలతో రవాణా సౌకర్యం కల్పిస్తున్న ఆర్టీసీని లాభాల పేరుతో ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తే సామాన్య ప్రజలపై తీవ్ర భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం 2024 నుంచి పినాకిల్ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రమాదకరమని, ప్రస్తుతం ఆర్టీసీకి కిలోమీటరుకు రూ.40 ఆదాయం వస్తుండగా, పినాకిల్ ఒప్పందంలో కిలోమీటరుకు రూ.72.55 చెల్లించాల్సి ఉంటుందని, దీనివల్ల ప్రభుత్వానికి భారీ నష్టం జరుగుతుందని, ఇది ఆర్టీసీని నష్టాల్లో నెట్టడానికి, ప్రైవేటీకరణకు బాటలు వేయడానికి చేస్తున్న కుట్ర అని విమర్శించారు. విద్యుత్ బస్సుల పేరుతో 750 బస్సులను ప్రైవేట్ వారికి అప్పగించేందుకు సన్నాహాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేపథ్యంలో సిఐటియు ప్రధాన డిమాండ్లను ప్రకటించారు. విద్యుత్ బస్సుల పేరుతో ఆర్టీసీ ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలని, పినాకిల్ కంపెనీతో కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని, ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ సంస్థే నేరుగా కొనుగోలు చేసి నడపాలని, ఆర్టీసీ డిపోలను, బస్సులను ప్రైవేట్ కంపెనీలకు అప్పగించకూడదని, మూసివేసిన డిపోలను తిరిగి అక్కడే ప్రారంభించాలని, ఆర్టీసీలో కొత్తగా 4,000 బస్సులను ప్రవేశపెట్టాలని, ఖాళీగా ఉన్న 12 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, ఉద్యోగుల ఉపాధి భద్రత, రిజర్వేషన్లు, కార్మిక హక్కులను పరిరక్షించాలని, గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంతాలకు బస్సు సర్వీసులను విస్తరించాలని, ప్రజలకు అందిస్తున్న ప్రయాణ రాయితీలు, సంక్షేమ పథకాలను కొనసాగించాలని, ఆర్టీసీ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీని ప్రభుత్వ రంగంలోనే బలోపేతం చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే.నాగభూషణ, ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్టీఆర్ శ్రీనివాసులు, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధు, శివప్రసాద్, మున్సిపల్ యూనియన్ నగర కార్యదర్శి తిరుమలేశు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బండారి ఎర్రి స్వామి, ఆజాం భాష, రంగనాథ్, చంద్ర, ఆటో యూనియన్ నాయకులు బంగారూ నాగరాజు, గ్రామపంచాయతీ నాయకులు నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు జనసేన సన్నద్ధత...

-అనంతకు విచ్చేసిన జిల్లా కోఆర్డినేటర్ శ్రీ సామినేని ఉదయభాను

-ఘన స్వాగతం పలికిన ఉమ్మడి అనంతపురము జిల్లా జనసేన అధ్యక్షులు, అహుడ చైర్మన్, అర్బన్ ఇంచార్జ్ శ్రీ టి.సి.వరుణ్, శ్రీ జయరాం రెడ్డి, శ్రీమతి దేవరకొండ జయమ్మ సపోర్ట్ టీం సభ్యులు...





అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 12 :

నియోజకవర్గాల ఇన్చార్జిలు పట్టణ అధ్యక్షులు, ముఖ్యనేతలు, కోఆర్డినేషన్ సభ్యులతో సమన్వయ సమావేశం... జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని జనసేనకు ఐక్యత బలం... క్షేత్రస్థాయిలో యువత, ప్రజలను మరింత మమేకం చేసుకోవాలి... స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి స్థానంలో గెలిచి తీరాలి... అలెగ్జాండర్ సబ్మిట్ హాల్లో కమిటీ సభ్యులకు, నాయకులకు దిశా నిర్దేశం... ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, నియోజకవర్గాల ఇంచార్జ్ లు, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## ఈనెల 14వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం ఉండదు..

-జిల్లా ప్రజలు గమనించాలి

-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..



అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 12 :

- ఈనెల 14వ తేదీన సోమవారం వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు ఉన్నందున అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం జరగదని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలన్నారు. అర్జీలు ఇచ్చేందుకు కలెక్టరేట్ కు ఎవరూ రాకూడదని తెలిపారు.

## గుంతకల్లు డిఆర్ఎం కార్యాలయంలో రైల్వే సమస్యలపై చర్చ

-ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ



గుంతకల్లు, కదిలించే వార్త, సెప్టెంబర్ 12 :

- అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలోని డిఆర్ఎం కార్యాలయంలో శనివారం గుంతకల్లు రైల్వే డివిజన్ డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తాని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. - గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని పలు రైల్వే సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే పలుమార్లు కేంద్ర మంత్రివర్యులకు వినతిపత్రాలు సమర్పించిన విషయాన్ని డిఆర్ఎం దృష్టికి ఎంపీ తీసుకెళ్లారు. - ఈ సమస్యలపై రైల్వే ఉన్నతాధికారులతో జరిగే సమావేశాల్లో మరోసారి ప్రత్యేకంగా ప్రస్తావించి, పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఎంని ఎంపీ కోరారు.

## 'పోషణ్ మాహ్ - 2026' వేడుకలు



శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 12:

'పోషణ్ మాహ్ - 2026' వేడుకలు సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్ 8, 2026 వరకు మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలలో నిర్వహించే అన్ని పోషణ్ మాహ్ కార్యక్రమాలలో ప్రజలందరూ విశేషంగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. సంపూర్ణ, ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పటిష్టమైన ప్రోటీన్ ఆహారం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ తగినంత ప్రోటీన్‌ను తమ దైనందిన ఆహారంలో తీసుకోవాలని సూచించారు. ప్రజలందరూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని మరియు సరైన పోషకాహార సూత్రాలను తప్పక పాటించాలని కలెక్టర్ కోరారు.

## హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక క్రిటికల్ కేర్ యూనిట్ ప్రారంభం

-పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,హిందూపూర్ ఎంపి పార్థసారథి





హిందూపురం, కదిలించే వార్త,సెప్టెంబర్ 12:

హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక క్రిటికల్ కేర్ యూనిట్ (సి సి యు) శనివారం పండగ వాతావరణంలో ప్రారంభమైంది. విజయవాడ నుండి వర్చువల్ విధానంలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రసాద్ (జె.పి.) నడ్డా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యప్రసాద్ గార్లు సంయుక్తంగా ఈ యూనిట్‌ను ప్రారంభించారు. అనంతరం హిందూపురం ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన స్థానిక ప్రారంభోత్సవంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథి, జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పెనుకొండ ఆర్డీఓ ఆనంద్, వీరయ్య, బాలాజీ జ్యోతిప్రజ్వలన చేసి యూనిట్‌ను పరిశీలించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు, తీవ్రమైన గుండె సంబంధిత, శ్వాసకోశ వ్యాధులతో బాధపడేవారికి మరియు రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణమే స్థానికంగానే అత్యుత్తమ వైద్య సేవలు అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ క్రిటికల్ కేర్ యూనిట్‌ను అందుబాటులోకి తెచ్చింది.అత్యవసర వైద్య సహాయం కోసం బెంగళూరు, అనంతపురం వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే ఉచితంగా మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు.ఈ యూనిట్‌లో అత్యాధునిక లైఫ్ సపోర్ట్ సిస్టమ్, వెంటిలేటర్లు, కార్డియాక్ మానిటర్లు మరియు ప్రతి బెడ్‌కు నేరుగా కనెక్ట్ చేసిన సెంట్రలైజ్డ్ ఆక్సిజన్ సరఫరా వ్యవస్థ అందుబాటులో ఉన్నాయి. నిరంతరం (24/7) సేవలు అందించేలా ప్రత్యేక వైద్య నిపుణులు మరియు శిక్షణ పొందిన నర్సింగ్ సిబ్బందిని నియమిస్తున్నట్లు అధికారులు వివరించారు. వసరమైన మిగిలిన సామాగ్రి మరియు అదనపు సిబ్బంది నియామక ప్రక్రియ త్వరలోనే పూర్తయి, పూర్తిస్థాయి వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఎండహెచ్ఓ డాక్టర్ ఫైరోజాబేగం,జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారిణి డాక్టర్ శ్రీకాంతి, మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆఫ్తాబ్ఆసుపత్రి ఆర్ ఎం ఓ డాక్టర్ ప్రసాద్, వైద్యాధికారులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పండుగ ఎంత ముఖ్యమో.. పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యం








-వినాయక చవితి సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత

-మిడుతూరు హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో వెయ్యి మట్టి విగ్రహాల పంపిణీ

-వినాయక చవితి పూజల్లో మట్టి విగ్రహాలు మాత్రమే ఉండాలన్న సునీత

రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 12 :

మన సాంప్రదాయాల ప్రకారం పండుగలు ఎంత ముఖ్యమో.. జన జీవనానికి పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. వినాయక చవితి సందర్భంగా ఆమె పాపంపేటలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. టీడీపీ నేత మిడుతూరు హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పాపంపేట వాసులకు వెయ్యి వినాయక విగ్రహాలను అందజేస్తూ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. పర్యావరణం బాగుండాలన్న మంచి ఉద్దేశ్యంతో మిడుతూరు హరీష్ పాపంపేటలో వెయ్యి మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందజేయడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో మీ పరిసర ప్రాంతాల్లో మట్టి విగ్రహాలను పూజించేలా అవగాహన కల్పించాలన్నారు. అసలే నీటి వనరులు తక్కువగా ఉన్న మన జిల్లాలో ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహాలను నీటిలో వేయడం వలన తీవ్రమైన కాలుష్యం జరుగుతుందన్నారు. ఇది పర్యావరణానికి ఎంతో హాని కలిగేలా చేస్తుందన్నారు. మన సంస్కృతి సాంప్రదాయం ప్రకారం మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసి గరికతో పూజలు చేయాలన్నారు. ప్రజలంతా దీనిని గుర్తించాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు.

# తాగునీటికి ఎక్కడా సమస్య రానివ్వద్దు.. ముందస్తు ప్రణాళికలు ఉండాలి

-అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

-ఎంపీడీఓలు, ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులతో సమీక్ష

-జల్ జీవన్ మిషన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్న సునీత

-రాబోయే రోజుల్లో పరిస్థితులు దృష్టించుకోవాలని సూచన

రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 12 :

రాప్తాడు నియోజకవర్గంలోని 6మండలాల్లో ఎక్కడా తాగునీటి సమస్య రానివ్వద్దని.. అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీవోలు, ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా ఎల్-నినో సమస్య ఉన్న నేపథ్యంలో గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న తాగునీటి వనరులు, అలాగే ఎక్కడెక్కడ సమస్య ఉందన్నది తెలుసుకున్నారు. ఇప్పటికే తన దృష్టికి వచ్చిన ప్రాంతాల గురించి చర్చించారు. అనంతపురం రూరల్ మండలంలోని కక్కలపల్లి కాలనీ, పాపంపేట, ఆత్మకూరు మండలంలోని ఆత్మకూరు, పంపనూర్ తండా, ఇంకా రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రాప్తాడు మండలాలలోని గ్రామాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చర్చించారు. బోర్లలో నీటి మట్టం తగ్గినప్పుడు పైపులు అదనంగా దించడం, మోటార్స్ వెంటనే రిపేర్ చేయడం వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. అనంతపురం రూరల్ మండలంలో ప్రస్తుతం జలజీవన్ మిషన్ పనులు త్వరగా పూర్తిచేస్తే రెండు నెలల్లో నీరు ఇవ్వగలుగుతామన్నారు. అక్కంపల్లి దగ్గర బోర్లను రన్ చేస్తే కక్కలపల్లి, పాపంపేటకు ఇవే నీరు సరఫరా చేయవచ్చన్నారు. ఇప్పటికే జలజీవన్ మిషన్ కింద 8 ట్యాంకులు కట్టి వాటి ద్వారా ఎస్కేయూ వరకు నీరు ఇస్తున్నామన్నారు. నరసనాయనకుంట, ఎం.బి.పల్లి, సజ్జల కాలువ ప్రాంతాల్లో పెండింగ్లో ఉన్న నీటి సమస్యను తీర్చినట్టు చెప్పారు. చియ్యేడు ఎస్సీ కాలనీ, అక్కంపల్లి, సుభాష్ కాలనీల్లో నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. రాప్తాడు మండలం పాలబావి మినహా ఇంకా ఏ గ్రామాల్లోనూ నీటి సమస్య లేదని.. కాకపోతే భూగర్భ జలాలు తగ్గుముఖం పడితే.. రానున్న రోజుల్లో నీటి సమస్య వచ్చే అవకాశం ఉందన్నారు. కావున సర్ఫేస్ వాటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. చెన్నేకొత్తపల్లి మండలం పల్లెన్నగారిపల్లి, ప్రసన్నాయపేట డిపినింగ్ చేయాల్సి ఉందన్నారు. ఒంటికొండ, హరియాన్ చెరువు, న్యామద్దెల, ప్యాదిండి, సికేపల్లి, పల్లెన్నగారిపల్లిలో నీటి సరఫరా కోసం ట్యాంకర్లు అవసరం ఉంటుందన్నారు. రామగిరి మండలం కొండాపురం, మాదాపురంలో కాస్త నీరు తగ్గిందని.. గంగంపల్లి నుండి సరఫరా చేస్తున్నారన్నారు. సంపుకు కనెక్షన్ ఇవ్వడానికి పైపులు కావాలని, డీప్నింగ్ చేయాలన్నారు. నరసంపల్లి సంపుకు నీరు నింపితే రామగిరి మండలంలోని 12 గ్రామాలు, కనగానపల్లి మండలంలో



22 గ్రామాలకి నీటి సరఫరా చేయవచ్చన్నారు. వీటికి అంచనాలు తయారు చేయవలసిందిగా ఆదేశించారు. ఆత్మకూరు మండలంలోని పంపనూరు తాండాకు సరఫరా చేసే మోటారు కెనాల్ లో ఉందని.. దాని మరమ్మతుకు ఇరిగేషన్ అధికారులతో మాట్లాడాలన్నారు. సత్యసాయి నీటి సరఫరా కొనసాగితే ఆత్మకూరులో ఎటువంటి సమస్యలు ఉండవన్నారు. మరోవైపు నూతన పింఛన్ల కోసం దరఖాస్తుల గురించి కూడా చర్చించారు. పింఛన్ల విషయంలో తహసిల్దార్ కార్యాలయంలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఒంటరి మహిళ సర్టిఫికెట్లు, ఇతర ధృవ పత్రాలకు సంతకాలు ఆలస్యం కాకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన అందరూ దరఖాస్తు చేసుకునేలా చూడాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు.

# గుంతకల్లు ఏరియా ఆసుపత్రిలో ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీ ప్రారంభం







-కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, తదితరులు..

గుంతకల్లు, కదిలించే వార్త, సెప్టెంబర్ 12 :

- రాష్ట్రవ్యాప్తంగా 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబరేటరీలను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా గారు వర్చువల్ గా ప్రారంభించారు. విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదికలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి క్రిటికల్ కేర్ బ్లాకులు, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబరేటరీలను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ప్రారంభించారు. రూ.249 కోట్ల వ్యయంతో 22 ప్రాజెక్టులను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఇందులోభాగంగా ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (PM-ABHIM) కింద గుంతకల్లు పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ప్రయోగశాలను గౌరవ కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా గారు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సమక్షంలో వర్చువల్‌గా ప్రారంభించారు. శనివారం గుంతకల్లు పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీ (IPHL)ను వర్చువల్ విధానంలో ప్రారంభించిన కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, తదితరులు. పాల్గొన్నారు. - ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ IPHL అందుబాటులోకి రావడం గుంతకల్లు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో ప్రయోజనకరం అని అన్నారు. వివిధ రకాల వైద్య పరీక్షలను స్థానికంగానే నిర్వహించుకునే అవకాశం కలగడంతో వ్యాధులను సకాలంలో గుర్తించడం, సరైన చికిత్స అందించడం మరింత సులభతరం కానుందన్నారు. ముఖ్యమైన వైద్య పరీక్షల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గడంతో ప్రజలకు సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా అవుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి గుంతకల్లు ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులకు ఈ సౌకర్యం మరింత మెరుగైన వైద్య సేవలను అందించడంలో కీలకంగా నిలుస్తుందన్నారు. - ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గుంతకల్లు నియోజకవర్గంలో ఆరోగ్య మౌలిక వసతులను మరింత బలోపేతం చేసేందుకు నా వంతు కృషి కొనసాగిస్తామన్నారు. - ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా.ఈ.వెంకటరావు, ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా.ఆర్.అజేంద్రరావు, ఆర్ఎంఓ డా. జయవర్ధన్ రెడ్డి, వైద్యులు, సీనియర్ రెసిడెంట్ వైద్యులు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.దూ

# గుంతకల్లు నియోజకవర్గంలో గ్రామీణ రహదారి అభివృద్ధికి రూ.4.23 కోట్ల నిధులు







-జి.కొట్టాల -- ఖాజీపురం రహదారి నిర్మాణానికి భూమి పూజ..

-కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, తదితరులు..

గుంతకల్లు, కదిలించే వార్త, సెప్టెంబర్ 12 :

- గుంతకల్లు నియోజకవర్గంలో ఆలూరు రోడ్డు నుంచి బంటనహాల్ గ్రామం వరకు ూాూాజ× (Special Assistance to States for Capital Investment) పథకం కింద రూ.4.23 కోట్లతో చేపట్టనున్న సుమారు 6.5 నుంచి 7 కిలోమీటర్ల బీటీ రోడ్డు పనులకు భూమి పూజకు సంబంధించిన కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, తదితరులు పాల్గొన్నారు. - ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న రహదారి సమస్యకు పరిష్కారం లభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని నిధులు తీసుకురావడంలో చేసిన కృషి అభినందనీయం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిధులు కేటాయిస్తూ రహదారులు, ఇతర మౌలిక వసతులను అభివృద్ధి చేస్తోందన్నారు. - ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని వేగవంతం చేయడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మరిన్ని అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు.

-జి.కొట్టాల -- ఖాజీపురం రహదారి నిర్మాణానికి భూమి పూజ :

- గుంతకల్లు పట్టణ సమీపంలోని జి.కొట్టాల గ్రామం నుంచి ఖాజీపురం వరకు SASCI (Special Assistance to States for Capital Investment) నిధుల ద్వారా రూ.3.80 కోట్లతో నిర్మించనున్న బీటీ రహదారి పనులకు భూమి పూజ చేసే కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల వంటి మౌలిక వసతులను కల్పించడం ద్వారా ప్రజల రవాణా కష్టాలను తొలగించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. - ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేషన్ డైరెక్టర్లు, చైర్మన్లు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీరాజ్ అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి జిల్లాలో పర్యావరణ హిత గణేష్ మహోత్సవాలు – అవగాహన కార్యక్రమం







**-మట్టి వినాయకునే పూజిద్దాం -పర్యావరణాన్ని పరిరక్షిద్దాం**

**- జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**

**పుట్టపర్తి, కదిలించే వార్త,సెప్టెంబర్ 12:**

వినాయక చతుర్థి సందర్భంగా మట్టి వినాయకుడిని పూజించాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గురువారం చిన్నంపల్లి మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు,ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన వినాయక చతుర్థి సందర్భంగా మట్టి విగ్రహాల తయారీ,చిట్టి చేతుల్లో మట్టి గణపతి కార్యక్రమంలో చిన్నారులు చేసిన మట్టి బొమ్మలకు బహుమతి ప్రదానం చెసారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వినాయక చవితి విశిష్టతను కాపాడేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. సహజ రంగులతో చేసిన మట్టి ప్రతిమలతో పర్యావరణ అనుకూల వినాయక చవితిని జరుపుకోవాలన్నారు. వినాయక చవితి పండుగను సుస్థిరంగా మరియు పర్యావరణానికి అనుకూలంగా జరుపుకోవాలని, చెరువులు మరియు జల వనరులకు నష్టం కలిగించే వ్యర్థ పదార్థాల వినియోగం తగ్గిద్దాం లేదా పూర్తిగా మానేయాలన్నారు. మట్టితో చేసిన ప్రతిమలను వాడాలని, విగ్రహాల తయారీకి సహజసిద్ధమైన రంగులను ప్రకృతిలో లభ్యమయ్యే పత్తి, నారా వంటి పదార్థాలను వినియోగించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (POP) విగ్రహాల వాడకం నిషేధించబడిందని మరియు పిఒపిలో హానికరమైన రసాయనాలు నీటి కాలుష్యానికి దారితీస్తాయని మరియు నీటి వనరుల కాలుష్యాన్ని నివారించడానికి పర్యావరణ అనుకూలమైన (క్లే) గణేష్ విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలన్నారు. సుప్రీంకోర్టు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలకు అనుగుణంగా విగ్రహాల తయారీ, నిమజ్జన కార్యక్రమం జరగాలని సూచించారు. వినాయక మండపాలకు అనుమతులు జారీ చేసేటప్పుడు మరియు విగ్రహాల ఏర్పాటు సమయంలో కూడా రెవెన్యూ డిపార్ట్మెంట్, మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా పంచాయతీ డిపార్ట్మెంట్, అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖ మరియు పోలీసు డిపార్ట్మెంట్‌లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన సవరించిన మార్గదర్శకాలను అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ ఇంజనీర్, శ్రీమతి శశికళ,డిఆర్‌డిఎ పిడి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం

**-16వ జాతీయ వినియోగదారుల సదస్సులో శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**

**పుట్టపర్తి, కదిలించే వార్త, సెప్టెంబర్ 12:**

వస్తువుల ప్రత్యక్ష కొనుగోలు నుంచి ఆన్‌లైన్ సేవల వరకు వినియోగదారులకు సంపూర్ణ అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని, వినియోగదారుల హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. పుట్టపర్తిలోని సాయి ఆరామం కాన్ఫరెన్స్ హాల్‌లో 16వ జాతీయ వినియోగదారుల అవగాహన సదస్సు, మహాసభలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ (CAPCO), కన్స్యూమర్ కోఆర్డినేషన్ కౌన్సిల్ (CCC), న్యూఢిల్లీ సంయుక్త ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆహార, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ సహకారంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు.

**-సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినియోగదారులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి "ఒకే సంస్థ -- ఒకే గళం" అనే భావనతో విధానపరమైన నిర్ణయాల్లో వినియోగదారుల హక్కులను బలంగా వినిపించాలనే లక్ష్యంతో 1990లో జజజ ఆవిర్భవించడం వినియోగదారుల ఉద్యమంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా అభివర్ణించారు. శ్రీ సత్యసాయి జిల్లాలో వినియోగదారులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై మరింత అవగాహన కల్పించేందుకు వివిధ శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

**-ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి**

సభాధ్యక్షులు, CAPCO/CCC చైర్మన్ శ్రీ జి. సురేష్ కుమార్ మాట్లాడుతూ, వినియోగదారులు తమ హక్కులపై అవగాహన పెంచుకుని "ప్రశ్నించే తత్వాన్ని" అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. శ్రీ సత్యసాయి నడయాడిన పవిత్ర పుట్టపర్తి నేలపై జాతీయ స్థాయిలో వినియోగదారుల ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. సదస్సుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్న ప్రభుత్వ యంత్రాంగానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సదస్సులో CCC జాతీయ చైర్మన్ శ్రీ అభిషేక్ శ్రీవాస్తవ, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ డైరెక్టర్ శ్రీమతి ప్రేమ సంజని పట్నాల, ప్రొఫెసర్ అనిల్ జవహరి, జూరాజూ గౌరవ చైర్మన్ శ్రీ నాగేశ్వరరావు,CCC వ్యవస్థాపకులు శ్రీ ఎం. కృష్ణారెడ్డి, మాజీ చైర్మన్ శ్రీ షాజీ, హైకోర్టు అడ్వకేట్ శ్రీ సునీల్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. CCC 35 ఏళ్ల ప్రస్థానంCCC ఆవిర్భవించి 35 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అతిథులు ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించారు. వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారంలో డిజిటల్ విధానాలు, ఆన్‌లైన్ న్యాయ ప్రక్రియలు కీలకంగా మారుతున్నాయని వక్తలు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వినియోగదారుల చైతన్యం, వీశ్రా అమలు, ఆహార భద్రత, సురక్షిత డిజిటల్ లావాదేవీలపై గత 15 సంవత్సరాలుగా జూరాజూ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తోందని తెలిపారు. కొత్త సాంకేతిక సవాళ్లపై చర్చ ప్రస్తుత ఆధునిక కాలంలో వినియోగదారులు కేవలం ధర, నాణ్యత సమస్యలకే పరిమితం కాకుండా ఈ-కామర్స్, ఆన్‌లైన్ మోసాలు, తప్పుడు ప్రకటనలు, డేటా రక్షణ, కృత్రిమ మేధస్సు (AI), డిజిటల్ చెల్లింపులు, ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి అనేక కొత్త సవాళ్లను ఎదుర్కొంటున్నారని CCC ప్రతినిధులు తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న సదస్సులో ప్రధానంగా: డిజిటల్, ఆర్థిక రంగాల్లో వినియోగదారుల అవగాహన పెంపు - ఆహార, ఆరోగ్య భద్రతను మెరుగుపరచడం యువతను వినియోగదారుల ఉద్యమంలో భాగస్వాములను చేయడం ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత సులభతరం చేయడం భవిష్యత్ జాతీయ వినియోగదారుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం వంటి అంశాలపై చర్చలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. "సమస్యలపై వ్యక్తిగతంగా పోరాడటం కంటే... ఉమ్మడి కార్యాచరణతోనే వినియోగదారుల హక్కుల పరిరక్షణ సాధ్యమవుతుంది" అనే సందేశంతో జాతీయ స్థాయిలో వినియోగదారుల సంఘాలను మరింత బలోపేతం చేయాలని సదస్సు పిలుపునిచ్చింది. మధ్యాహ్నం నిర్వహించిన ప్రత్యేక వినియోగదారుల అవగాహన కార్యక్రమంలో జజజ ప్రతినిధులు రామ్ అవతార్, అమృత్ లాల్ షాహ్, భైక లక్ష్మి, పవన్ గోయల్, నాగార్జున, విజయలక్ష్మి, మిశ్రా తదితరులతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. పది రాష్ట్రాల నుంచి జజజ ప్రతినిధులు హాజరై జాతీయ స్థాయిలో వినియోగదారుల ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.




# మట్టి వినాయకుడిని పూజించాలి

**-పర్యావరణాన్ని పరిరక్షించాలి..**

**-జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్..**

**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 12 :**

– వినాయక చతుర్థి సందర్భంగా మట్టి వినాయకుడిని పూజించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ పేర్కొన్నారు. శనివారం అనంతపురం నగరంలోని రాజేంద్ర మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన వినాయక చతుర్థి సందర్భంగా మట్టి విగ్రహాల స్టాల్ ప్రారంభోత్సవంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. – ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి విశిష్టతను కాపాడేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. సహజ రంగులతో చేసిన మట్టి ప్రతిమలతో పర్యావరణ అనుకూల వినాయక చవితిని జరుపుకోవాలన్నారు. వినాయక చవితి పండుగను సుస్థిరంగా మరియు పర్యావరణానికి అనుకూలంగా జరుపుకోవాలని, చెరువులు మరియు జల వనరులకు నష్టం కలిగించే వ్యర్థ పదార్థాల వినియోగం తగ్గిద్దాం లేదా పూర్తిగా మానేయాలన్నారు. మట్టితో చేసిన ప్రతిమలను వాడాలని, విగ్రహాల తయారీకి సహజసిద్ధమైన రంగులను ప్రకృతిలో లభ్యమయ్యే పత్తి, నారా వంటి పదార్థాలను వినియోగించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (POP) విగ్రహాల వాడకం నిషేధించబడిందని మరియు పిఒపిలో హానికరమైన రసాయనాలు నీటి కాలుష్యానికి దారితీస్తాయన్నారు. నీటి వనరుల కాలుష్యాన్ని నివారించడానికి పర్యావరణ అనుకూలమైన (క్లే) గణేష్ విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలన్నారు. సుప్రీంకోర్టు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలకు అనుగుణంగా విగ్రహాల తయారీ, నిమజ్జన కార్యక్రమం జరగాలని సూచించారు. వినాయక మండపాలకు అనుమతులు జారీ చేసేటప్పుడు మరియు విగ్రహాల ఏర్పాటు సమయంలో కూడా రెవెన్యూ డిపార్ట్మెంట్, మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా పంచాయతీ డిపార్ట్మెంట్, అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖ మరియు పోలీసు డిపార్ట్మెంట్‌లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన సవరించిన మార్గదర్శకాలను అనుసరి ంచాలన్నారు. – ఈ కార్యక్రమంలో ఏపీ కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ శ్రీమతి శశికళ, ఏఈఈ కృష్ణా రెడ్డి, కుమారి హరిణి, ఉమా మల్లేశ్వరీ దేవి, తదితరులు పాల్గొన్నారు.



# క్షణాల్లో స్పందించారు.. ప్రాణం నిలిపారు!

**-వెలిగల్లు డ్యామ్ వద్ద ఆత్మహత్యకు యత్నించిన యువతిని కాపాడిన గాలివీడు పోలీసులు..**

**-గాలివీడు పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ..**

**అన్నమయ్య జిల్లా క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 12 :**

సమాచారం అందిన వెంటనే అప్రమత్తమై, సమయస్ఫూర్తితో వ్యవహరించిన గాలివీడు పోలీసులు ఒక యువతి నిండు ప్రాణాన్ని కాపాడారు. శనివారం సాయంత్రం సుమారు 04:00 గంటల సమయంలో గాలివీడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీ జె. నరసింహారెడ్డి విధి నిర్వహణలో ఉండగా.. రాయచోటి టౌన్‌కు చెందిన ఒక మహిళ తీవ్ర ఆందోళనతో ఫోన్ చేశారు. తన కుమార్తె వెలిగల్లు డ్యామ్ వద్ద ఆత్మహత్య చేసుకోబోతున్నట్లు, ఫోన్ చేసిందని, తన కుమార్తెను వెంటనే కాపాడాలని వేడుకున్నారు. ఈ సమాచారం అందుకున్న వెంటనే ఎస్ఐ నరసింహారెడ్డి తన సిబ్బందితో కలిసి హుటాహుటిన వెలిగల్లు డ్యామ్ వద్దకు చేరుకున్నారు. ఆత్మహత్యకు సిద్ధపడుతున్న ఆ యువతిని గుర్తించి, చాకచక్యంగా వ్యవహరించి సురక్షితంగా రక్షించారు. అనంతరం ఆమెను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. ˆయువతిని సముదాయించి, ఆత్మహత్యకు గల కారణాలను ఎస్ఐ ఆరా తీశారు. తన పిన్ని గతంలో తనతో ఎంతో ఆప్యాయంగా ఉండేవారని, అయితే ఇటీవల ముఖం తిప్పుకుని, ఇకపై నీతో మాట్లాడను అని చెప్పడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యానని యువతి కన్నీటిపర్యంతమైంది. ఆ బాధను తట్టుకోలేకే వెలిగల్లు డ్యామ్ వద్దకు వచ్చి ప్రాణాలు తీసుకోవాలనుకున్నట్లు తెలిపింది. చిన్న చిన్న కారణాలకు ప్రాణాలు తీసుకోవడం సరికాదని, సమస్యలు వస్తే కుటుంబ సభ్యులతో మాట్లాడుకుని పరిష్కరి ంచుకోవాలని పోలీసులు ఆ యువతికి తగిన కౌన్సెలింగ్ నిర్వహించి మనోధైర్యాన్ని నింపారు. వెంటనే యువతి బంధువులకు సమాచారం అందించి, వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. భవిష్య త్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పిల్లల మానసిక స్థితిని గమనిస్తూ ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించి, యువతిని సురక్షితంగా వారి సంరక్షణకు అప్పగించారు.

**-పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ అభినందనలు..**

మహిళ కన్నీటి ఆవేదనకు తక్షణమే స్పందించి, ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరించి ఓ యువతి ప్రాణాన్ని కాపాడిన గాలివీడు ఎస్ఐ శ్రీ జె. నరసింహారెడ్డిని మరియు సిబ్బందిని అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్,.. ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల ప్రాణ రక్షణే పోలీసుల ప్రథమ కర్తవ్యమని, ఆపదలో ఉన్నవారు పోలీసులను ఆశ్రయించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తెలియజేశారు.



## శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ ధ్వజస్తంభ, ప్రధాన కలశ స్థాపన మహోత్సవంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్..

**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 12**

– అనంతపురం నగరంలోని కృష్ణ కళామందిరంలో ఉన్న శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ ధ్వజస్తంభ, ప్రధాన కలశ స్థాపన మహోత్సవం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంత రెవెన్యూ ఉద్యోగుల క్రెడిట్ సహకార సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ ఉద్యోగుల సేవా సంఘం, అనంత రెవెన్యూ ఉద్యోగుల క్రీడలు ఉ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆలయ ధ్వజస్తంభ, ప్రధాన కలశ స్థాపన మహోత్సవంలో భాగంగా మొదటిరోజు శ్రీ గణపతి పూజ, పుణ్యాహవచనం, నవగ్రహాది దేవతల కలశస్థాపన, మూలవిరాట్టు పూజ, ధ్వజస్తంభ ఆవాహన పూజ, ప్రధాన పూజా, మంగళహారతి నిర్వహించగా, ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, డీఆర్ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రేమంతకుమార్, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దివాకర్ బాబు, జిల్లా స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోషియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీ సంజీవరెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, అనంత రెవెన్యూ ఉద్యోగుల క్రెడిట్ సహకార సొసైటీ వైస్ చైర్మన్ బిఎం.భాష, సెక్రటరీ కుల్లాయప్ప, ట్రెజరర్ సంజీవరాయుడు, కలెక్టరేట్ యూనిట్ ట్రెజరర్ భరత్, తదితరులు పాల్గొన్నారు.



# వినాయక చవితి పండుగ కారణంగా సోమవారం గ్రీవెన్స్ రద్దు..

**-జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్..**

**మదనపల్లె, క్రైమ్ కదిలించే వార్త, సెప్టెంబర్ 12:**

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని సోమవారం (సెప్టెంబర్ 14వ తేదీ) ప్రభుత్వ సెలవు దినం కావడంతో, ఆ రోజు మదనపల్లె లోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రతి వారం నిర్వహించే 'గ్రీవెన్స్' (ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం) రద్దు చేయడం జరిగిందని, అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్,. ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ సమస్యలపై ఫిర్యాదు చేయడానికి వచ్చే ప్రజలు ఈ విషయాన్ని గమనించి పోలీస్ శాఖకు సహకరించవలసిందిగా ఆయన కోరారు.



## విద్యా సంస్థల పరిసరాలలో పొగాకు విక్రయిస్తే కఠిన చర్యలు

**-జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS**

**-'ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్'లో భాగంగా విద్యాసంస్థల పరిసరాల్లో తనిఖీలులి**

**-నిబంధనలు ఉల్లంఘించిన 5 దుకాణాలకు జరిమానాలు**





**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 12 :**

విద్యాసంస్థల పరిసరాల్లో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని శనివారం జిల్లా వ్యాప్తంగా 'ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్' తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ IPS ఆదేశాల మేరకు అనంతపురం రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని చైతన్య టెక్నో స్కూల్, నెహ్రూ స్కూల్, శ్రీకృష్ణదేవరాయ హైస్కూల్ సమీపంలో ఈగల్ టీమ్, రెండో పట్టణ పోలీసులు సంయుక్తంగా ఈ తనిఖీలు చేపట్టారు. పాఠశాలలకు 500 మీటర్ల పరిధిలోని 7 బడ్డీ, కిరాణా దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో జూహూ-2003 (సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల నిషేధ చట్టం) నిబంధనలను ఉల్లంఘించి పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న 5 దుకాణాల యజమానులకు రూ. 2,200 జరిమానా విధించారు. విద్యాసంస్థల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు విక్రయించడం చట్టరీత్యా నేరమని దుకాణదారులకు స్పష్టం చేశారు. మళ్లీ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో రెండో పట్టణ సిఐ పుల్లయ్య, ఎస్ఐ రామకృష్ణ, ఈగల్ సెల్ ఎస్ఐ బి. హనుమంతుతో పాటు సిబ్బంది అమర్నాథ్ రెడ్డి, నల్లపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి తగాదాలతో ఇద్దరు పిల్లలతో సహా చెరువులో దూకబోయిన తల్లి

**- సమయస్ఫూర్తితో ముగ్గురి ప్రాణాలు నిలబెట్టిన శింగనమల పోలీసులు**

**శింగనమల, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 12 :**

కుటుంబ సమస్యలు, ఆస్తి వివాదాలతో మనస్తాపానికి గురై ఇద్దరు చిన్నారిలతో కలిసి చెరువులో దూకి ఆత్మహత్యకు యత్నించిన ఓ తల్లిని శింగనమల పోలీసులు సకాలంలో స్పందించి కాపాడారు. మానవీయ కోణంలో స్పందించి ముగ్గురి ప్రాణాలను నిలబెట్టిన పోలీసుల సమయస్ఫూర్తిపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.



**-ఘటన వివరాలు :**

ముచ్చుకోట గ్రామానికి చెందిన ఓ మహిళ కుటుంబంలో తలెత్తిన కలహాలు, ఆస్తి తగాదాల వల్ల తీవ్ర విరక్తి చెందింది. ఈ క్రమంలోనే తన ఇద్దరు పిల్లలతో కలిసి జీవితాన్ని ముగించాలనే నిశ్చయంతో శింగనమల చెరువు వద్దకు ఈరోజు సాయంత్రం చేరుకుంది. సదరు మహిళ తన పిల్లలతో కలిసి చెరువులో దూకేందుకు యత్నిస్తుండగా గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.

**-అప్రమత్తమై రంగంలోకి ...**

సమాచారం అందుకున్న వెంటనే శింగనమల సి.ఐ రాగిరి రామయ్య తక్షణమే స్పందించారు. ఎస్సై ప్రసాద్, ఏఎస్ఐ అశోక్, హెచ్‌సీ జింకల భాష, పీసీ సంపత్‌లతో కూడిన బృందంతో కలిసి క్షణాల్లో శింగనమల చెరువు వద్దకు చేరుకున్నారు. అప్పటికే ఆందోళనలో ఉన్న బాధితులను సురక్షితంగా ఒడ్డుకు తీసుకువచ్చి, వారికి ఎలాంటి ప్రమాదం జరగకుండా కాపాడారు.

**-కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పగింత :**

అనంతరం బాధితులను పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారికి భోజన వసతి కల్పించి మనోధైర్యాన్ని నూరిపోశారు. సమస్య ఏదైనా చర్చలతో పరిష్కరించుకోవాలి తప్ప, ప్రాణాలు తీసుకోవడం పరిష్కారం కాదని ఎస్సై ప్రసాద్ బాధితురాలికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను స్టేషన్‌కు పిలిపించి, సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి బాధితులను సురక్షితంగా వారికి అప్పగించారు. సమయానికి చేరుకుని ముగ్గురి ప్రాణాలు కాపాడిన ఎస్సై ప్రసాద్, సిబ్బందిని స్థానికులు, గ్రామస్తులు కొనియాడారు.

## మత్తు పదార్థాలకు బానిసైతే భవిష్యత్తు నాశనం

**-జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు...శ్రీకృష్ణదేవరాయ పాఠశాలలో విద్యార్థులకు 'ఈగల్ టీమ్' అవగాహన సదస్సులి**

**-మాదక ద్రవ్యాల సమాచారం తెలిపేందుకు టోల్ ఫ్రీ నంబర్ 1972 ఉపయోగించాలిలి**




**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 12 :**

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, క్రమశిక్షణతో కూడిన మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ఈగల్ టీమ్ ఎస్సై హనుమంత పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఖూూ ఆదేశాల మేరకు... స్థానిక శ్రీకృష్ణదేవరాయ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదకద్రవ్యాలు (డ్రగ్స్, గంజాయి) వలన కలిగే దుష్పరిణామాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈగల్ ఎస్సై మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వినియోగం, విక్రయం లేదా రవాణా చేయడం తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు. వీటికి పాల్పడితే చీఖూ (ఎన్‌డీపీఎస్) చట్టం కింద ఎదుర్కోవాల్సి వచ్చే కఠినమైన చట్టపరమైన చర్యలను విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల విక్రయాలు, సరఫరా, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే తక్షణమే ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు కాల్ చేసి తెలియజేయాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా రహస్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈగల్ సిబ్బందితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710